జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

రంగారెడ్డి గురువారం 3 సెప్టెంబర్ 2026 సంపుటి : 17 సంచిక : 56 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com



# హామీలు ఏవీ.. హామీ పత్రాలేవీ

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ధర్నా

## 'బాకీ కార్డులు' పంచుతూ నిరసన



**చేవెళ్ల సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చేవెళ్లలో బుధవారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా పార్టీ రాష్ట్ర నాయకుడు విజయ ఆర్య క్షత్రియ, చేవెళ్ల మాజీ ఇంచార్జ్ దేశమోళ్ల ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి ప్రజలకు 'బాకీ కార్డులు' పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ హామీలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి దేశమోళ్ల ఆంజనేయులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానినీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

## చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అవసరం



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి): ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) నిర్వహిస్తున్న హైదరాబాద్ ప్రెస్ టూర్‌లో భాగంగా ఉత్తరాఖండ్‌కు చెందిన 15 మంది సభ్యుల మీడియా ప్రతినిధి బృందం ఈ రోజు హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్--నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఐసీఎంఆర్--ఎన్ఐఎన్)ను సందర్శించింది. పోషకాహార పరిశోధన, ప్రజారోగ్య అవగాహన కోసం ఆ సంస్థ చేసిన మార్గదర్శక కృషి సహా... జాతీయ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలకు అవసరమైన సమాచారాన్ని అందించడంలో దాని పాత్రను గురించి పాత్రికేయులకు ఈ పర్యటన ఆచరణాత్మక అవగాహన కలిగించింది. ప్రతినిధి బృందాన్ని ఉద్దేశించి ఐసీఎంఆర్--ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ భారతి కులకర్ణి మాట్లాడుతూ... ఆహార కూర్పు, పోషక అవసరాలు, ఆహార మార్గదర్శకాలపై శాస్త్రీయ ఆధారాలను రూపొందించడంలో తమ సంస్థ కార్యకలాపాలను వివరించారు.

## జలసిరి పథకం కింద నిర్మించే చేపల పెంపక చెరువుల్లో గంగపుత్రులకు అవకాశం కల్పించాలి

### టిజిఎస్ రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర

**హైదరాబాద్:** జలసిరి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా నిర్మించనున్న చేపల పెంపక చెరువుల్లో, చేపల వేట మరియు చేపల విక్రయాన్ని కులవృత్తిగా చేసుకుని జీవిస్తున్న నిరుపేద సనాతన సాంప్రదాయ మత్స్యకార గంగపుత్ర కులస్తులకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు హైదరాబాద్ పంజాగుట్టలోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళిక - మిగతా2లో



## ఇష్టానుసారంగా నాపరాతి గనుల తవ్వకాలు



రాయల్టీ లేకుండా లారీల్లో నాపరాతి తరలింపు?

రోజుకు సుమారు 20 లారీలు రాకపోకలు.. రాయల్టీ లేని నాపరాతి లారీల తనిఖీలు ఎక్కడ?

ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి.. మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుల ఆరోపణలు

# పెంపుడు కుక్కల ఆరోగ్యం కోసం 'హెల్తీ బెల్లీ' విడుదల



**హైదరాబాద్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) :** ఇంట్లో తయారుచేసిన ఆహారం తినిపించే పెంపుడు జంతువుల యజమానుల్లో 26 శాతం మంది కుక్కల్లో జీర్ణ సమస్యలను గమనించినట్లు మార్స్ పెట్ న్యూట్రిషన్ ఇండియా అంతర్గత అధ్యయనంలో వెల్లడైందని మార్స్ పెట్ న్యూట్రిషన్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అయేషా హుడా బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెద్ద కుక్కల ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు తోడ్పడే పెడిగ్రీ హెల్తీ బెల్లి సంపూర్ణ, సమతుల్య ఆహారాన్ని పెడిగ్రీ విడుదల చేసినట్లు చెప్పారు. 22ఫీట్ ఎగ్జిక్యూటివ్ క్రియేటివ్ డైరెక్టర్ శ్యామ్ నాయర్ తోకలసి అయన మాట్లాడుతూ గుమ్మడికాయ, చిలగడదుంప, సులభంగా జీర్ణమయ్యే చికెన్, గుడ్డు ప్రోటీన్లు, ప్రీబయోటిక్స్, ఫైబర్ ఇందులో ఉన్నాయని తెలిపారు. శాస్త్రీయ పోషకాహారంతో కుక్కల జీర్ణ ఆరోగ్యానికి ప్రత్యేక పరిష్కారాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఉత్పత్తి ప్రచారంలో భాగంగా భారత క్రికెటర్ కేఎల్ రాహుల్, అతని కుక్కతో రూపొందించిన బ్రాండ్ ఫిల్మ్‌ను విడుదల చేసినట్లు చెప్పారు.

# ఘనంగా వై ఎస్ ఆర్ వర్ధంతి వేడుకలు

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**కేశంపేట సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి) ప్రతినిధి** కేశంపేట మండల కేంద్రంలో కాకునూరు చౌరస్తాలోని దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ 17వ వర్ధంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంద్రతీ రమణ గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం రమణ గౌడ్ మాట్లాడుతూ దివగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ ం రాజశేఖరరెడ్డి ఘనత ఆయన పథకాల గూర్చి కొనియాడారు జలయజ్ఞం పథకం ద్వారా కోట్లాది మంది రైతులకు జల వనరుల సమస్యలను తొలగించిన అపర భగీరథుడు వై యస్ ర్ అన్ని ఆయన నిట్టి చుక్కలతో నూతన చరిత్ర రాసిన జలప్రదత యుగపురుషుడని కొనియాడారు ఆయన అడుగుజాడలో మనమందరము నడవాలని అన్నారు ఈ 17 వ వర్ధంతి సందర్భంగా నాయకులు శ్రీకాంతరెడ్డి పోలేమోని కృష్ణయ్య మంచే వెంకటయ్య భీమయ్య పాండు గౌడ్ హరికిషనరెడ్డి ప్రశాంత్ రెడ్డి పిట్టలు సాయిలు మోహీన్ యం శంకర్ ఎస్ శ్రీనివాలు మంద సునీల్ సాయికృష్ణ దామోదర్ రెడ్డి జగత్ రెడ్డితో పాటు ప్రజలు పాల్గొనారు

# మహాదేవపురంలో మహానేత వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని 277వ డివిజన్ మహాదేవపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ చూపిన మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరంలో కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని, వైద్య సిబ్బందితో మాట్లాడి శిబిరం నిర్వహణను పరిశీలించారు. ప్రజలు ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంట శివరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి , ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు షఫీ, అఫ్జల్, అజామ్, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ రఫియా బేగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# భౌరంపేట్‌లో శ్రీ శ్రీ ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన శ్రీ శ్రీ శ్రీ శ్యాక్తానంద గిరి స్వామి

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి )** ఐశ్వర్యాంబిక తపోవనం త్రిశక్తి పీఠం పూజ్య గురువులు శ్రీ శ్రీ శ్రీ శక్తానంద గిరి స్వామి వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లో మల్లన్న గుడి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి, ఆలయ అభివృద్ధికి సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు. అనంతరం స్వామి వారిని గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజలు, భక్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ సమస్యలు పరిష్కరించాలి

నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్‌కు కాలనీవాసుల వినతి



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ పరిధిలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్‌కు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా బీటీ, సిమెంట్ రహదారులు, వీధిదీపాలు, డ్రైనేజీ తదితర సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.కాలనీల్లో చాలా కాలంగా నెలకొన్న ప్రాథమిక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాలనీ ప్రతినిధులు తెలిపారు.రహదారుల పరిస్థితి మెరుగుపరచడంతో పాటు, వీధిదీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ.. కాలనీవాసులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, మాజీ ఎమ్మెల్యే ఎందల లక్ష్మీనారాయణ, నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్, బి.ఎన్. శ్రీనివాస్, వివిధ కాలనీల ప్రతినిధులు మధుసూదన్, రఘు, రవి, సుభాష్, బాబ్ల కొణిజేటి సంతోష్, గోయల్, నర్సింగరావు, లక్ష్మీకాంతం, కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సర్వే సత్యనారాయణకు మర్యాదపూర్వక కలయిక



**బోయిన్ పల్లి,సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)** మాజీ మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ త్రిమూర్తి కాలనీలో కేంద్ర మాజీ మంత్రి, పెద్దలు సర్వే సత్యనారాయణను ఎంపీ ఈటల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భానుక నర్మద మల్లికార్జున్ పాల్గొన్నారు.

# వంద రోజుల్లో స్వర్గం చూపిస్తామని..వెయ్యి రోజులుగా నరకం

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఫైర్

షాద్ నగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ మహా ధర్నా

హాజరైన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలతో కూడిన 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన



**కొత్తూరు సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా..షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ వెయ్యి రోజులపాలన విఫలమైన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ షాద్నగర్ చౌరస్తాలో మహా ధర్నా చేపట్టింది.ఈ కార్యక్రమంలో కొత్తూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ 1000 రోజులను 'క్రిమినల్ వేస్ట్' అని, పాలన 'ప్రజా పీడన' అని ఆయన అభివర్ణించారు. ప్రభుత్వం అబద్ధాలు, అజ్ఞానం, అరాచకం, అవినీతితో నిండిపోయిందని, అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు. 100 రోజుల్లో స్వర్గం చూపిస్తామని చెప్పి.. 1000 రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారని విమర్శించారు.ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నెరవేర్చని హామీలను 420 అడుగుల ఫ్లెక్సీ రూపంలో రూపొందించి ప్రదర్శించారు.ఈ ధర్నాలో మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్,మాజీ కౌన్సిలర్స్ లు కోస్గి శ్రీనివాస్,చంద్రకళ రాజేందర్ గౌడ్,బ్యాగరి ప్రసన్న లత యాదయ్య,బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగ గళ్ళ శివకుమార్, నాయకులు కర్రోళ్ల లక్ష్మయ్య,జోగు బాలరాజ్, సాకలి సుధాకర్,బండి కృష్ణ,శ్రీనివాస్ రెడ్డి,శ్రీశైలం,వెంకటేష్,రవి నాయక్,పార్టీ నాయ

# చౌరస్తాలో టిప్పర్ బోల్తా.. స్తంభించిన ట్రాఫిక్

ఐరన్ ప్లేట్ల లోడుతో వెళ్తుండగా ప్రమాదం.. తప్పిన ప్రాణనష్టం



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):** బోయిన్‌పల్లి చౌరస్తాలో ఐరన్ ప్లేట్ల లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ ఒక్కసారిగా బోల్తా పడటంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌరస్తా నుంచి బాలానగర్ వైపు వెళ్తున్న టిప్పర్ లారీ టర్నింగ్ వద్ద అదుపుతప్పి బోల్తా పడింది.ప్రమాద సమయంలో లారీలో భారీగా ఐరన్ ప్లేట్లు ఉండటంతో రోడ్డుపై పడిపోయాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం సహాయక చర్యలు చేపట్టి వాహనాల రాకపోకలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు.ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

# 22 నిబంధనలపై మహేంద్రహిల్స్ వాసుల ఆగ్రహం

సమస్యల పరిష్కారానికి ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 22ఏ నిబంధనల కారణంగా మహేంద్రహిల్స్ పరిధిలోని దాదాపు 16 కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ స్థానిక ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మహేంద్రహిల్స్ పరిధిలోని త్రిమూర్తి కాలనీ, శాంతినికేతన్ కాలనీ, ధనలక్ష్మీ కాలనీ, రవి కాలనీ, బాలంరాయి కాలనీ, సంతోష్ కాలనీ, వైజయంతి కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు 22ఏ నిబంధనల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఆస్తుల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు తదితర అంశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా మహేంద్రహిల్స్ పరిధిలోని పది మందికి పైగా కాలనీల అధ్యక్షులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. 22ఏ నిబంధనల కారణంగా కాలనీవాసులకు జరుగుతున్న నష్టాన్ని, సమస్యలను ఎంపీకి వివరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# ముగిసిన హైసియా ఇంటర్ కార్పొరేట్ స్పోర్ట్స్ టోర్నమెంట్




**హైదరాబాద్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) :** 25వ హైసియా ఇంటర్ కార్పొరేట్ స్పోర్ట్స్ టోర్నమెంట్ 2025-26 ముగిసినట్లు హైసియా అధ్యక్షుడు ఫ్లైట్ లెఫ్టినెంట్ బిపిన్ పెండ్యాల బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలిలోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఇన్ఫోసిస్, టీసీఎస్ చెరో 5 టైటిళ్లు, 11 పోడియం ఫినిష్‌లతో ఓవరాల్ చాంపియన్లుగా నిలిచాయని తెలిపారు. డెలాయిట్ కన్సల్టింగ్ ఇండియా పురుషుల ఫీల్డ్ క్రికెట్, మహిళల బాక్స్ క్రికెట్ టైటిళ్లు గెలుచుకుంది. ఎన్విరి ఇండియా(బాస్కెట్‌బాల్), ఎంట్రైన్ సాఫ్ట్‌వేర్(మెన్స్ ఫుట్‌బాల్), డి.ఇ.షా(టెన్నిస్), సింక్రనీ ఇంటర్నేషనల్(పూల్) విజేతలుగా నిలిచాయని తెలిపారు. ఫిబ్రవరి-జూన్ మధ్య 60కిపైగా ఐటీ, జీసీసీ సంస్థలకు చెందిన 270కిపైగా జట్లు, 2,135 మంది టెకీలు 17 క్రీడాంశాల్లో పోటీపడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ గచ్చిబౌలి డీసీ హెడ్ ప్రణబ్ భరద్వాజ్, పీడబ్ల్యూసీ ఇండియా అసోసియేట్ డైరెక్టర్ మహమ్మద్ ఆసిఫ్ ఇక్బాల్, బ్రిగేడియర్ ఇందర్ సేతి, 2024 క్యారమ్స్ వరల్డ్ చాంపియన్ కె.శ్రీనివాస్ పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేశారని తెలిపారు.

# 5న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా

22ఏ సమస్యపై ప్రభుత్వ తీరుకు నిరసన.. తరలిరావాలని కాలనీవాసులకు పిలుపు



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి):** మహేంద్రహిల్స్ పరిధిలో 22ఏ నిబంధనల వల్ల ఎదురవుతున్న సమస్యలపై ప్రభుత్వం నుంచి తగిన స్పందన రాకపోవడంతో ఈ నెల 5న ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద శాంతియుత మహాధర్నా నిర్వహించనున్నట్లు కాలనీ ప్రతినిధులు ప్రకటించారు. సమస్య తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పరిష్కారం కోసం ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.22ఏ నిబంధనల కారణంగా మహేంద్రహిల్స్ పరిధిలోని పలు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఇప్పటికే సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అయినప్పటికీ సమస్యకు తగిన పరిష్కారం లభించకపోవడంతో శాంతియుతంగా మహాధర్నా చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.మహేంద్రహిల్స్ పరిధిలోని త్రిమూర్తి కాలనీ, శాంతినికేతన్ కాలనీ, ధనలక్ష్మీ కాలనీ, రవి కాలనీ, బాలంరాయి కాలనీ, సంతోష్ కాలనీ, వైజయంతి కాలనీతో పాటు ఇతర కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో ధర్నాకు తరలిరావాలని కాలనీ ప్రతినిధులు పిలుపునిచ్చారు.ప్రజల హక్కుల పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ శాంతియుత మహాధర్నాకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రొ.ఎం.కుమార్ ములుగంకు రాధాకృష్ణన్ ఎక్సలెన్స్ అవార్డు

హైదరాబాద్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి) : 30 ఏళ్లకు పైగా ఉన్నత విద్యా రంగంలో సేవలందించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి, సీనియర్ ప్రొఫెసర్ ఎం.కుమార్ ములుగంను డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎక్సలెన్స్ అవార్డు-2026కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం(తెలంగాణ ఇంటెలెక్చువల్స్ ఫోరం) రాష్ట్ర అధ్యక్షుడు డా.రాజ్ నారాయణ్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నుంచి ఈ ఏడాది ఈ అవార్డుకు కుమార్ ములుగంను ఒక్కరినే ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 4న ఓయూ వీసీ లాడ్జ్ హాల్‌లో జరిగే కార్యక్రమంలో అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.



# ఎస్ఐఆర్ - 2026 నోటీసుల హియరింగ్, మరియు పరిష్కారం ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

**అర్హత కలిగిన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు చేయాలి**

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి**

**ఎస్ఐఆర్ నోటీసుల హియరింగ్ ప్రక్రియలో భాగంగా రాజేంద్రనగర్, బండ్లగూడ,హైదర్షాకోట్, శివరాం పల్లిలో జరుగుతున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తో కలిసి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి పరిశీలన**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** ఎస్ఐఆర్ – 2026 నోటీసుల హియరింగ్, మరియు పరిష్కారం ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.
ఎస్ఐఆర్ నోటీసుల హియరింగ్ ప్రక్రియలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని బండ్లగూడ, హైదర్‌షాకోట్, శివరాంపల్లి ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి పరిశీలించారు.
రంగారెడ్డి జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) హియరింగ్ ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి సంబంధిత ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను ఈ సందర్భంగా సీఈఓ ఆదేశించారు. జిల్లాలో నో మ్యాపింగ్, కేటగిరీలకు సంబంధించిన రికార్డులు, దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, హియరింగ్‌కు హాజరయ్యే అభ్యర్థుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధృవీకరించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు తగినంత మంది సిబ్బందిని నియమించి, రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలు, సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనులను కొనసాగించాలని సూచించారు. సంబంధిత పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయి సహాయం, రికార్డుల పరిశీలన మరియు ధృవీకరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.అనంతరం జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ సి. నారాయణ రెడ్డి శేరిలింగంపల్లి జోన్‌లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను పరిశీలించారు. హియరింగ్ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలను సమీక్షించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ాశఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, డిప్యూటీ కమిషనర్లు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం.. చింతల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి )** ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు, బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్నా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద తీవ్రంగా విమర్శించారు.రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, పేదలు తదితర వర్గాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేయడం తగదని అన్నారు.పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించాలి.. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి అంటూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల తరఫున పోరాడుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మహిళలు, యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

# చిన్నారుల కలకు ఎమ్మెల్యే చేయూత

## సంచార జాతి పిల్లల కోసం ఉన్నచోటే పాఠశాల.. వీర్లపల్లి శంకర్ హామీ

**షాద్‌నగర్, సెప్టెంబర్ 02(ప్రజాజ్యోతి):** చదువుకోవాలన్న తపన ఉన్నా సరైన వసతులు లేక విద్యకు దూరమవుతున్న సంచార జాతుల చిన్నారుల సమస్యపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించారు. చిన్నారుల విజ్ఞప్తిని విన్న వెంటనే వారి కోసం ఉన్నచోటే పాఠశాల నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంచార జాతులకు చెందిన పలువురు చిన్నారులు తమ తల్లిదండ్రులతో కలిసి ఎమ్మెల్యేను కలసి తమ సమస్యలను వివరించారు. తమ నివాస ప్రాంతానికి సమీపంలో పాఠశాల లేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, రవాణా సౌకర్యం లేక కొందరు చదువును మధ్యలోనే నిలిపివేయాల్సి వస్తోందని తెలిపారు. “చదువుకుంటే మా జీవితాలు మారతాయి.. మాకు ఒక బడి ఏర్పాటు చేయండి” అంటూ ఎమ్మెల్యేను కోరారు. చిన్నారుల మాటలు విన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారి పట్ల సానుకూలంగా స్పందించారు. వారు నివసిస్తున్న ప్రాంతంలోనే ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి పాఠశాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైన సహకారాన్ని అందించడంతో పాటు దాతల సహకారంతో పాఠశాల భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు.



**దాతల నుంచి భారీగా సహకారం**

ఎమ్మెల్యే హామీతో పలువురు దాతలు పాఠశాల నిర్మాణానికి సహకరించేందుకు ముందుకు వచ్చారు. మధురాపూర్ గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. బాలరాజు గౌడ్ రూ.51 వేల విరాళాన్ని అందించారు. ఇతర నాయకులు, దాతల నుంచి కలిపి సుమారు రూ.10 లక్షల మేరకు సహకారం అందించేందుకు హామీలు వచ్చినట్లు తెలిపారు. చిన్నారుల్లో చదువుకోవాలనే ఆసక్తి ఉండటం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ఆర్థిక పరిస్థితులు, రవాణా సమస్యలు వారి విద్యకు అడ్డంకిగా మారకూడదని పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి విద్య అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**కొంపల్లి, సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి ).** మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా కొంపల్లి డివిజన్‌లో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. కొంపల్లి డివిజన్ అధ్యక్షులు ఆదిరెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కొంపల్లి సెంటర్ పార్క్‌లోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమానికి విశేష కృషి చేశారని, రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన మహానేతగా ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్‌రెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారం గోపాల్‌రెడ్డి, లేబర్ సెల్ మేడ్చల్--మల్కాజిగిరి జనరల్ సెక్రటరీ కర్కల ఉపేందర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ ఇబ్రహీం, గోపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ఆంజనేయులు ముదిరాజ్, పులకంటి వెంకట్‌రెడ్డి, ఎడమ రాజశేఖర్‌రెడ్డి, తీగుల నరేంద్రగౌడ్, లక్ష్మీపతిరాజు, సందీప్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు లలితమ్మతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల గుండె చప్పుడు.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

**మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్**

**మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్**



**శామీర్ పేట్, సెప్టెంబర్ 2,(ప్రజాజ్యోతి)** దేశంలోని అనేక రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మూడుచింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ అన్నారు. బుధవారం వైఎస్సార్ 17వ వర్ధంతిని సందర్భంగా మూడుచింతలపల్లి చౌరస్తాలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైఎస్సార్ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాడని అన్నారు. ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, ఉచిత కరెంట్, ఒక్క రూపాయికే కిలో బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, పేదలకు భూ పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, సాగునీటి ప్రాజెక్టులు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేశారన్నారు. వీటితో పాటు ఐటీ రంగాన్ని తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాడని, అనేక సంక్షేమ పథకాలకు ప్రాణం పోసిన మహనీయుడు దివంగత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాపిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, బండి జగన్నాథం, బసవరెడ్డి, నర్సారెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, జెర్రిపోతుల నర్సింలు, రాజేంద్రప్రసాద్ గౌడ్, కటికెల గోపి, వీరేష్ గుప్తా, ప్రభాకర్ రెడ్డి, తునికి వెంకటేష్, ఆకుల నాగేష్, రాజిరెడ్డి, కొల్తూరు బాలకృష్ణ, తిరుపతి రెడ్డి, నర్సింలు, బండి రవి, ఆంజనేయులు,భాస్కర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ వ్యర్థాల తరలింపుపై నార్సింగి సర్కిల్ మున్సిపల్ అధికారులు కొరడా

**4 ట్రాక్టర్లు,1 లారీ పట్టుకున్న మున్సిపల్ అధికారులు**

**45 వేల జరిమానా విధింపు**

**అక్రమ వ్యర్థాలను అనధికారిగా డంపు చేస్తే చర్యలు తప్పవు**

**నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** అక్రమ వ్యర్థాలను అనధికారిగా డంపు చేస్తే చర్యలు తప్పవని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి హెచ్చరించారు.
సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ నార్సింగి సర్కిల్ పరిధిలోని వట్టినాగులపల్లి లో కొందరు వ్యక్తులు అక్రమంగా వ్యర్థాలను తరలిస్తున్నారు అని మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో నార్సింగ్ సర్కిల్ మున్సిపల్ అధికారులు వెంటనే మంగళవారం అర్ధరాత్రి అక్కడికి చేరుకొని తనిఖీలు నిర్వహించగా అక్కడ 4 ట్రాక్టర్లు, 1 పెద్ద టిప్పర్ లారీ లో వ్యర్థాలు ఉన్నట్టు గుర్తించారు. వెంటనే ట్రాక్టర్లు లారీ డ్రైవర్లను అదుపులోకి తీసుకొని, లారీలను పట్టుకొని మున్సిపల్ నిబంధనల ప్రకారం 45 వేల జరిమానా విధించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమంగా అభ్యర్థులను తరలించడం చట్ట విరుద్ధమన్నారు అనధికారిక ప్రదేశాల్లో డంపింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి అని తెలిపారు. ఎక్కడైనా అభ్యర్థులను పారబోసిన అనుమానాస్పద స్థితిలో నిర్ధాలు కనిపించిన వెంటనే నార్సింగ్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా చెత్తను రోడ్లపై కానీ, రోడ్ల పక్కన గాని, నిర్మానుష్య ప్రదేశాలలో కానీ వేసిన వారికి కూడా జరిమానా తప్పదని హెచ్చరించారు.

# కే వి ఆర్ వ్యాలీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: 296వ డివిజన్ దుండిగల్ పరిధిలోని కే వి ఆర్ వ్యాలీ (కే వి ఆర్ వాలీ )లో సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను కాలనీ వాసులు లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ ) నిధుల ద్వారా రూ.28 లక్షలు మంజూరు చేయించి, నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కొలన్ హన్మంత్ రెడ్డి శాలువాతో సత్కరించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెవిటి శ్రీనివాస్, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ రఫియా బేగం, డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, మైసి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మనోజ్ రెడ్డి, మహేందర్ యాదవ్, కావలి శశికుమార్, పద్మారావు, ఆలేటి శ్రీనివాస్, మల్లంపేట్ ప్రకాష్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ కాంగ్రెస్ పార్టీ

కెసిఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి

కాంగ్రెస్ రాకతో రాష్ట్రం, ప్రజలు అధోగతి

ఆరు గ్యారెంటీలు అమలు చేసేదాకా పోరాటం తప్పదు

బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై శంషాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం

పాల్గొన్న నియోజకవర్గం ఇంచార్జి కార్తిక్ రెడ్డి, డివిజన్, మండల అధ్యక్షులు




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన పేరును నిరసిస్తూ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి,కొత్వాల్ గూడ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్, శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వెయ్యి రోజులు పాలన చేసి కూడా ప్రజాకాంక్షలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, అందుకే ఈ పోరాటానికి అధిష్టానం ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. గతంలో కెసిఆర్ పాలనలో కెసిఆర్ కిట్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామాలు, పట్టణాలను ఎంతగానో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. కానీ ఎన్నికలకు ముందు రాష్ట్ర ఆదాయ వ్యయాలను చూసుకోకుండా ఇష్టారాజ్యంగా మేనిఫెస్టో తయారుచేసి ప్రజలను తప్పుదారి పట్టించి అధికారంలోకి వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు గడిచి వెయ్యి రోజులు అవుతున్న ఇప్పటిదాకా 6 గ్యారంటీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. తమ తప్పులు ఒప్పుకోకుండా కేసీఆర్ అప్పులు చేశారంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని, కాలేశ్వరం లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు, రైతులకు ఉచిత కరెంటు వంటి ఎన్నో కార్యక్రమాలు చేసిన కేసీఆర్ ను తప్పు పట్టడం కాంగ్రెస్ చేతకానితనమని పేర్కొన్నారు. ఉచిత బస్సు ఇచ్చి చేయి దులుపుకున్న రేవంత్ రెడ్డి మహిళలకు 2500 పెన్షన్ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తామన్నారని ఇప్పటిదాకా దానిని అమలు చేయలేదని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్ లను తిట్టడం తప్ప మరో పని లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చదాక తమ పార్టీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. కెసిఆర్ 200 రూపాయల పెన్షన్ 2000 చేశారని, దీనిని 4000 చేస్తానన్న రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ప్రశ్నించారు. రైతుబంధుకు 15000 ఇస్తామని చెప్పి గతంలో తమ ప్రభుత్వం ఇచ్చినంత కూడా ఇవ్వకుండా వేధిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దిగివచ్చేదాకా పోరాటం తప్పదని, సర్కారు మెడలు వంచి మరి గ్యారెంటీలు అమలు చేసేలా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెక్కల ఎల్లయ్య, మురలీధర్ రెడ్డి,బుర్కుంట సతీష్, రాజశేఖర్ గౌడ్, బుచ్చిరెడ్డి, జై సింహ, రాజేందర్,మంచర్ల శ్రీనివాస్, పరంధాములు, మురళి గౌడ్, పవిత్ర సాగర్, రమేష్, హనుమంతు ముదిరాజ్, వెంకటరెడ్డి, రాహుల్ అప్ప, జనార్ధన్, మహేష్ యాదవ్, వెంకటేష్, హరి గౌడ్, అర్జున్, సుధాకర్, వేణు, శ్రీనివాస్, బాలరాజు,గౌస్ పాషా చక్రధర్ రెడ్డి,వెంకటేష్,కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ గౌడ్**

**చేవెళ్లలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు**



**చేవెళ్ల, సెప్టెంబరు 2 (ప్రజా జ్యోతి):** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని కాంగ్రెస్ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం చేవెళ్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం మాట్లాడుతూ.. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి వైద్యాన్ని సామాన్యులకు చేరువ చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ప్రజా సంక్షేమ పాలనను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మాజీ చైర్మన్ సోలిపురం బలవంత్‌రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశం, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, డైరెక్టర్ పాండు యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పడాల రాములు, నాయకులు గుండాల రాములు, మాణిక్యం, జనార్ధన్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు బుచ్చిరెడ్డి, రామిరెడ్డి, శశిధర్ గౌడ్, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, జహంగీర్, అనంత రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్గారి కార్తీక్‌రెడ్డి, ఉప సర్పంచులు పాండు గౌడ్, విష్ణు గౌడ్, చంద్రయ్య కిరణ్ గౌడ్ మల్గారి బుచ్చిరెడ్డి, బేగారీ శ్రీనివాస్ అబ్దుల్ అజిత్ శివకుమార్ రెడ్డి, కరికే మల్లేష్, యాదయ్య, నర్సింహులు, పామెన శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసలపై బీఆర్ఎస్ సమరశంకం

**కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో .. హామీలు విఫలం**

**వెయ్యి రోజుల పాలన.. అబద్ధాల మయమే!**

**ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి రేవంత్‌రెడ్డి..?**

**--- పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**

**420 హామీలతో కాంగ్రెస్ కపట నాటకం:**

**పట్నం అవినాష్ రెడ్డి**

**గులాబీమయమైన షాబాద్ అంబేద్కర్ చౌరస్తా**





**షాబాద్ సెప్టెంబర్ 2 ( ప్రజాజ్యోతి )** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందంటూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం షాబాద్ మండల కూడలిలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి పిలుపుతో షాబాద్ మండల నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చాయి. దీంతో పట్టణ కూడలి గులాబీమయంగా మారింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. "ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు పోరాటం ఆపేది లేదు" అని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలను అమలు చేశామని నేతలు పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో వైకుంఠధామాలు, ప్రకృతివనాలు, డంపింగ్ యార్డులు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తుచేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో అనేకం ఇంకా అమలుకు నోచుకోలేదని వారు విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, వికలాంగులకు రూ.6,000 పింఛన్, రైతుబంధు కింద రూ.15 వేల సాయం వంటి హామీలను ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

**"కేసీఆర్‌ను విమర్శించడం తప్ప మరో పని లేదు"**

కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు గత ప్రభుత్వంపై, కేసీఆర్‌పై విమర్శలు చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పలు కార్యక్రమాలను కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. అప్పుల పేరుతో ప్రస్తుత ప్రభుత్వం తన వైఫల్యాల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.

**షాబాద్ మండల కేంద్రంలో గులాబీ జెండాలతో ప్రత్యేక ఆకర్షణ**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ షాబాద్ మండల కేంద్రంలో గులాబీ ఫ్లెక్సీలాతో భారీ ఫ్లెక్సీలతో నిరసన కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ దశలవారీగా ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రసిఫెంట్ నర్సింగరావు చేవెళ్ల బీఆర్ఎస్ మండల్ ప్రసిడెంట్ ప్రభాకర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్ బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు జడల రాజేందర్, మద్దూర్ పండు, నర్సింలు వివిధ గ్రామాల సర్పంచులు పాలమాకుల మల్లయ్య, దేవేందర్ రెడ్డి చాహన్ పాషా, ముక్రమ్ ఇమ్రాన్, మహిళలు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

.100 మంది మహిళలకు చీరల పంపిణీ.. జనసేన నాయకుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 2. (ప్రజా జ్యోతి):** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. మల్లికార్జున కాలనీలోని జనసేన పార్టీ సీనియర్ నేత, మేడ్చల్ ఇన్‌చార్జ్ లక్ష్మణ్ రావు నివాసంలో జరిగిన ఈ వేడుకల్లో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ మచ్చా సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం 100 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మచ్చా సుధాకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు. ఆయన నాయకత్వంలో జనసేన పార్టీ మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని ఆకాంక్షించారు.పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ప్రతి సంవత్సరం మరింత ఘనంగా నిర్వహించుకోవాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి విష్ణు సాయి, ఉపాధ్యక్షుడు హరీష్ సిరిగినీడి, శంకర్,రాధిక, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో పనిచేసిన వారికి గుర్తింపు

కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ నూతన ఉపాధ్యక్షుడిగా మల్కాపురం మల్లేష్ ముదిరాజ్ ఎన్నిక

ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలి

పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి



**కొత్తూరు సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీని కంచుకోటగా మార్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్,సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా పిలుపునిచ్చారు.బుధవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నూతన ఉపాధ్యక్షుడిగా మల్కాపురం మల్లేష్ ముదిరాజ్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పార్టీలో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని,కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని వారు కోరారు. నిత్య కృషీవలుడు,అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి షాద్నగర్ నియోజకవర్గాన్ని ప్రగతి వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చూపిన మార్గంలో నడుద్దాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబర్ ఖాన్,గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రభుత్వ పాలన కాదు.. వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా పీడన!

ప్రజా సమస్యలను గాలి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 2 ప్రజాజ్యోతి:** ఇది 1000 రోజుల ప్రభుత్వ పాలన కాదు వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా పీడనా అని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై బీఆర్ఎస్ పోరుబాట కార్యక్రమంలో భాగంగా, బుధవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు 420 అడుగుల, కాంగ్రెస్ 420 హామీల ఫ్లెక్సీతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుమంచిరెడ్డి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని ధర్నా చేపట్టారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో రాస్తా రోకో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేసిన మోసాలను, ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అరాచకాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో పాటు స్థానిక ఎమ్మెల్యే కారణంగా నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను వివరించి, ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించారు. యాచారం మంచాల అబ్దుల్లాపూర్మెట్ మండలాలలో కాంగ్రెస్ మోసాల పట్ల పోరుబాట నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు.

# వేగం కంటే ప్రాణం ముఖ్యం

**ఎన్జేఆర్ ట్రస్ట్ చైర్మన్ దీపికా జానకిరామ్**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు**



**చేవెళ్ల, సెప్టెంబరు 2 (ప్రజా జ్యోతి):** వేగంగా గమ్యస్థానానికి చేరుకోవడం కంటే సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే ముఖ్యమని నందమూరి జానకీరామ్ ట్రస్ట్ చైర్మన్ నందమూరి దీపికా జానకీరామ్ అన్నారు. దివంగత నటుడు, మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ 70వ జయంతిని పురస్కరించుకుని నందమూరి జానకీరామ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్జేఆర్ ట్రస్ట్ చైర్మన్ దీపికా జానకిరామ్, చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సతీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపికా జానకీరామ్ మాట్లాడుతూ.. యువత వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అతివేగానికి దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని కోరారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ఒక కుటుంబాన్ని విషాదంలోకి నెట్టే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని అన్నారు. చిన్న జాగ్రత్త ఒక ప్రాణాన్ని కాపాడుతుందని, ఒక ప్రాణం కాపాడితే ఒక కుటుంబం ఆనందంగా ఉంటుందని పేర్కొన్నారు. 'డ్రైవ్ సేఫ్.. రీచ్ సేఫ్.. రిటర్న్ సేఫ్' అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ సీఐ సతీష్ మాట్లాడుతూ.. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, అతివేగం నివారణ, సెల్‌ఫోన్ వినియోగం నియంత్రణ, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని తెలిపారు. అనంతరం లక్కీడిప్ ద్వారా ఐదుగురు విద్యార్థులకు హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ కరెన్సీ ముఠా గుట్టు రట్టు చేసిన శంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు

**ముగ్గురు నిందితులను అరెస్టు, పరారీలో మరొకరు**

**నిందితుల వద్ద నుండి 2.91 లక్షల నకిలీ కరెన్సీ, ప్రింటింగ్ మిషన్లు,3 సెల్ ఫోన్లు,1 బైకు, ఇతర సామాగ్రి స్వాధీనం**

**నకిలీ నోట్ల తయారీ ప్రక్రియను ఇంస్టాగ్రామ్ రీల్లో చూసి నేర్చుకొని ప్రింటింగ్**

**1 లక్ష ఒరిజినల్ నగదుకు,2.50 లక్షలు నకిలీ నోట్లు ఇచ్చేందుకు కొందరితో అంగీకారం**

**ఇంస్టాగ్రామ్ లో రియల్ చేసిన సుధీర్ జాన్ అలియాస్ వంశీ కూడ కేసు నమోదు**

**నకిలీ నోట్ల తో ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలి**

**శంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ డిసిపి కెవస్ రావు**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, బాలనగర్ పోలీసులు సంయుక్తంగా నకిలీ కరెన్సీ ముఠ గుట్టు రట్టు చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 2.91 లక్షల నకిలీ కరెన్సీ, ప్రింటింగ్ మిషన్లు,3 సెల్ ఫోన్లు,1 బైకు, ఇతర సామాగ్రి స్వాధీనం చేసుకున్న ఘటన బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

శంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ అడిషనల్ డీసీపీ కేవస్ రావు తెలిపిన వివరాల ప్రకారం నకిలీ నోట్లు తయారు చేస్తున్నారన్న పక్క సమాచారం రావడంతో శంషాబాద్ టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్, బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్ వారి బృందంతో బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహించి మా ఇంట్లో నకిలీ నోట్లు తయారు చేస్తున్న రమావత్ రాము అలియాస్ మహమ్మద్, రమావత్ మూతిలాల్, రమావత్ గాంధీ ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 2.91 లక్షల నకిలీ కరెన్సీ, ప్రింటింగ్ మిషన్లు,3 సెల్ ఫోన్లు,1 బైకు, ఇతర సామాగ్రి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

నల్గొండ జిల్లా వడ్డీ పట్ల మండలం చింతల్ తాండ గ్రామానికి చెందిన రమావత్ రాము అలియాస్ మహమ్మద్ (జొమాటో డెలివరీ బాయ్),రమావత్ మూతిలాల్ (రాపిడో డ్రైవర్), రమావత్ గాంధీ (ఆటో డ్రైవర్) ఒకే గ్రామానికి చెందిన వీరు ముగ్గురు కలిసి జలసాలకు అలవాటు పడి ఈజీ మని సంపాదించాలని ఉద్దేశంతో నకిలీ నోట్లు తయారు చేసేందుకు సిద్ధపడ్డారు. నకిలీ నోట్లు తయారు చేయడం ఎలా అని యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ లో రీలు చూసి ఆకర్షితులై ప్రింటర్ దీనికి సంబంధించిన వస్తువులు అన్నీ కొనుగోలు చేసి తయారు చేయడం ప్రారంభించారన్నారు. తయారుచేసిన నకిలీ నోట్లో ను చలామణి చేసేందుకు ఇతరులతో 1 లక్ష నగదు ఇస్తే 2.50 లక్షలు నకిలీ కరెన్సీ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసిందన్నారు నకిలీ నోట్లో టెస్టింగ్ చేసేందుకు ముందుగా రాత్రిల సమయంలో వైన్ షాపులు, పాన్ షాప్ లు, రద్దీగా ఉండే ప్రదేశాల్లో చలామణి చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పక్క సమాచారంతో ముగ్గురు వ్యక్తులు అరెస్టు చేసి వారి వద్ద నుండి నగదు నకిలీ నోట్లో తయారుచేసిన పనిముట్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం జరిగింది అన్నారు. సోషల్ మీడియాలో ఏ రీల్స్ తయారుచేసిన నాగోల్ బండ్లగూడ చెందిన నాగోల్ బండ్లగూడ చెందిన సుధీర్ జాన్ అలియాస్ వంశీ పై కూడా కేసును నమోదు చేశామన్నారు. నకిలీ కరెన్సీ నోట్లు వర్జినల్ నోట్లతో ఏమాత్రం తేడా లేనివిధంగా తయారు చేయడం జరిగిందన్నారు. ముగ్గురు నిందితులు రమావత్ రాము అలియాస్ మహమ్మద్, రమావత్ మూతిలాల్, రమావత్ గాంధీ లను అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇంస్టాగ్రామ్ లో రియల్ చేసిన సుధీర్ జాన్ అలియాస్ వంశీ పరారీలో ఉన్నట్లు తెలిపారు. త్వరలో అతని కూడా అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. నకిలీ కరెన్సీ నోట్లతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# కొత్తపల్లి,కన్మన్ కాల్వ, మరికల్ లో ఏకగ్రీవంగా నూతన ఎమ్మార్పీఎస్ కమిటీలు ఎన్నిక

**చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి నాగని వెంకట్ రాములు**

**చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగలపల్లి మొగులయ్య**





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 02 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి,కన్మన్‌కల్వ, మరికల్ గ్రామాల్లో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.చౌడాపూర్ మండల ఇన్‌చార్జి నాగని వెంకట్ రాములు,మండల అధ్యక్షులు మొగుళ్లపల్లి మొగులయ్య,కుల్కచర్ల మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు మొగులయ్య ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి నూతన కమిటీలను ఎంపిక చేశారు.కొత్తపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా పెంటల నర్సింలు,అధికార ప్రతినిధిగా పెంటల రమేష్,ప్రధాన కార్యదర్శిగా పెంటల వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కన్మన్ కాల్వ గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు పండుగ నర్సింలు,అధికార ప్రతినిధిగా నడిమింటి వెంకటేష్,ఉపాధ్యక్షులు గుంజలపాటి మొగులయ్య మరియు మిగతా వారిని వివిధ పోస్టులలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే మరికల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా పుల్లగాల గణేష్,అధికార ప్రతినిధి డంగు యాదయ్య, ఉపాధ్యక్షులు జోగు నర్సింలు మరియు మిగతా వారిని వివిధ పోస్టులలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా చౌడాపూర్ మండల ఇన్చార్జి నాగని వెంకట్ రాములు మాట్లాడుతూ.అదేవిధంగా మండల పరిధిలోని ఇతర గ్రామాల్లోనూ ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేసి,గ్రామస్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందించారు.సంఘం ఆశయాల సాధనతో పాటు సామాజిక హక్కులు,సమాజ అభివృద్ధి కోసం ప్రతి గ్రామంలో ఐక్యంగా పనిచేయాలని నాయకులు సూచించారు.గ్రామాల్లోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పెంటల చెన్నయ్య,జోగు కృష్ణయ్య,చౌడాపూర్ మండల ప్రజాజ్యోతి రిపోర్టర్ జోగు శ్రీనివాస్, కుర్మయ్య, రామచందర్,విజయ్, నర్సింలుతో పాటు మరికల్ నర్సింలు, గణేష్,యాదయ్య, ఎద్దమనిషి రామయ్య గ్రామ పెద్దలు,కన్మన్ కాల్వ బొక్కలో లింగం,చంద్రయ్య,మల్లె పోగు అంజనేయులు గ్రామ పెద్దలు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసి.. అన్నదానం నిర్వహించి.. ఘనంగా నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుకలు



**అల్వాల్, సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి** మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుకలను నిడమలూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వెంకటాపురం చౌరస్తాలోని పీజేఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నందికంటి శ్రీధర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందాన్ని నిర్వాహించారు. నందికంటి శ్రీధర్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పలువురు కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, మరింత ఉన్నత స్థాయి రాజకీయ భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ధోలి రమేష్, సూర్య ప్రకాష్ రెడ్డి, మార్షల్ రాజు, మహిళా కార్యకర్తలు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ బాస్ ఇంటిలోకి ప్రవేశిస్తున్న ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్




హైదరాబాద్ ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ ఈరోజు బిగ్ బాస్ సీజన్ 20తో తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది, ఇది ఐదు ఎడిషన్లలో హిందీ, తమిళం, తెలుగు, కన్నడ మరియు బెంగాలీ ఉంటుంది. దేశవ్యాప్తంగా బ్రాండ్ ఉనికిని మరింత బలోపేతం చేసే దిశగా ఈ భాగస్వామ్యం ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుంది. బిగ్ బాస్ కేవలం ఒక టెలివిజన్ కార్యక్రమంగా మాత్రమే కాకుండా, టెలివిజన్, డిజిటల్ మరియు సోషల్ మీడియా వేదికలపై విస్తృత చర్చలను రేకెత్తించే ఒక సాంస్కృతిక పరిణామంగా ఎదిగింది. వివిధ భాషలు మరియు ప్రాంతాలలోని ప్రేక్షకులతో అనుసంధానమయ్యే దీని సామర్థ్యం, దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులలో పరిచయం, విశ్వాసం మరియు ఆకాంక్షను నిర్మించడానికి ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్‌కు దీన్ని ఒక శక్తివంతమైన వేదికగా మారుస్తుంది. ఈ భాగస్వామ్యం బిగ్ బాస్ యొక్క హిందీ, తమిళం, తెలుగు, కన్నడ మరియు బెంగాలీ ఎడిషన్ల వరకు విస్తరించి ఉంది, వీటిని వరుసగా సల్మాన్ ఖాన్, విజయ్ సేతుపతి, నాగార్జున అక్కినేని, కిచ్చా సుదీప్ మరియు సౌరవ్ గంగూలీ నిర్వహిస్తున్నారు.

## వార్డు సభ్యుల ఫోరం నూతన కమిటీ ఎన్నిక

**మండల అధ్యక్షుడిగా చెనిగేలా శ్రీకాంత్**

**గౌరవ అధ్యక్షుడిగా ఎండీ నయూమ్‌ఖాన్**





**చేవెళ్ల సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం వ్యవస్థాపకురాలు నాగవెల్లి జ్యోతి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి గ్యార సురేష్, జిల్లా కో ఇన్‌చార్జి దన్నె మల్లేష్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల వార్డు సభ్యుల ఫోరం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఆలూరు గ్రామం మొదటి వార్డు సభ్యుడు చెనిగేలా శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడిగా ఎండీ నయూమ్ ఖాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పల్లని మహేందర్, విజయ్ కుమార్, కృష్ణమాచారి, అధికార ప్రతినిధిగా జిన్నారం రమేష్, ప్రధాన కార్యదర్శిగా రాకేష్, మహేందర్, మండల కార్యదర్శిగా మల్లేష్, రవీందర్, సహాయ కార్యదర్శిగా టి. మల్లేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా రమాదేవి, రామకృష్ణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ.. నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి ఫోరం ద్వారా సమష్టిగా కృషి చేయాలని సూచించారు. వార్డు సభ్యులకు ప్రభుత్వం నెలకు రూ.3 వేల గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కీలకంగా పనిచేస్తున్న వార్డు సభ్యులకు భద్రతా కార్డులు మంజూరు చేయాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు వార్డు సభ్యులు మరణిస్తే వారి కుటుంబాలకు రూ.3 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. వార్డు సభ్యుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఫోరం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని వార్డు సభ్యులను సమన్వయం చేసుకుని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలి

**బీసీలపై ముఖ్యమంత్రి వైఖరి మార్చుకోవాలి:**
**జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు ఆర్.కృష్ణయ్య.**
**జాతీయ బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ కుమార్.**





**మోమిన్ పేట సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు పార్లమెంటు సభ్యులు ఆర్. కృష్ణయ్య, జాతీయ బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మోమిన్ పేట మండల పరిధిలోని స్వగ్రామం రాళ్లగుడిపల్లి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆరోపించారు. ఎన్నికల్లో బీసీలకు గతంలో ఉన్న రిజర్వేషన్లను తగ్గించి, మున్సిపల్ ఎన్నికల్లోనూ బీసీలకు అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. మంత్రివర్గంలో 9 బీసీలకు ఇవ్వకుండా తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉండగా, కేవలం 3 అవకాశం కల్పించి, ప్రాధాన్యత లేని శాఖలు కేటాయించడం ద్వారా బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని అన్నారు. కార్పొరేషన్ చైర్మన్ పదవులు, సమాచార శాఖ కమిషనర్లు, కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ తదితర కీలక పోస్టుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించడం లేదని ఆరోపించారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల్లో బీసీ రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయాలని, బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖలో కీలక అధికారుల నియామకాల్లోనూ బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు. బీసీల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి, సర్పంచులు మహిపాల్, రాజు చౌహాన్, బీసీ సంఘం నాయకులు లక్ష్మయ్య, ఆసి రెడ్డి, రామ్ పాల్ యాదవ్, భీమ్ రజు, లింగం, అశోక్, బక్క కృష్ణ, పివీ దాస్, అనంతి, రామచందర్, వంశీ, ఇతర బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా నాపరాతి గనుల తవ్వకాలు

**రాయల్టీ లేకుండా లారీల్లో నాపరాతి తరలింపు?**
**రోజుకు సుమారు 20 లారీలు రాకపోకలు**
**రాయల్టీ లేని నాపరాతి లారీల తనిఖీలు ఎక్కడ?**
**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి**
**మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుల ఆరోపణలు**





**బషీరాబాద్, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని ఎక్మాయి, క్యాద్గిర, జీవన్గి, కొర్విచేడ్ గ్రామాల పరిధిలో నాపరాతి తవ్వకాలు, తరలింపుపై స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా నాపరాతి గనులు తవ్వుతున్నారని, రాయల్టీ చెల్లింపులు లేకుండానే నాపరాతిని లారీల్లో తరలిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం రోజుకు సుమారు 20 లారీల వరకు నాపరాతి తరలింపు జరుగుతున్నట్లు చెబుతున్నారు. రాయల్టీ చెల్లింపులు లేకుండా నాపరాతి తరలింపు జరిగితే ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

**రాయల్టీ లేని లారీల తనిఖీలు ఎక్కడ?**

మండల పరిధిలో నాపరాతి లారీలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నప్పటికీ వాటిపై సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారా? లేదా? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. నాపరాతి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలను, నాపరాతిని తరలిస్తున్న వాహనాలను మైనింగ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు లేకుండా తవ్వకాలు, రాయల్టీ చెల్లించకుండా నాపరాతి తరలింపు జరుగుతున్నట్లు అధికారులు నిర్ధారిస్తే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మైనింగ్ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

# హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

**అద్దె భవనాల్లో విద్యార్థుల అవస్థలు**
**ప్రభుత్వం స్పందించకుంటే నిరాహార దీక్ష**
**మాదిగ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కవేలి రాములు**



**చేవెళ్ల సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల కళాశాల వసతి గృహాలకు సొంత స్థలం కేటాయించి శాశ్వత భవనాలు నిర్మించాలని మాదిగ విద్యార్థి సంఘం (ఎంఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు కవేలి రాములు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 2005లోనే హాస్టళ్లు మంజూరైనా పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో ఏళ్ల తరబడి ఆలస్యమయ్యాయని అన్నారు. విద్యార్థి సంఘాల పోరాటాల ఫలితంగా 2018లో వసతి గృహాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. తాను అప్పట్లో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో హాస్టళ్ల కోసం అనేక పోరాటాలు, నిరాహార దీక్షలు నిర్వహించినట్లు గుర్తుచేశారు. అప్పటి సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నిషిత కూడా హాస్టళ్ల ఏర్పాటులో కీలకంగా కృషి చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతుండటంతో విద్యార్థులు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని రాములు తెలిపారు. భవన యజమానులకు అద్దెలు సకాలంలో అందకపోవడంతో తరచూ సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

**ప్రభుత్వ స్థలాలు కేటాయించాలి**

చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, లైబ్రరీ, ఎక్స్చేంజ్, పోలీస్‌స్టేషన్ సమీపంలోని ప్రభుత్వ ఖాళీ స్థలాలను పరిశీలించి బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. వెంటనే స్థలం కేటాయించి నిధులు మంజూరు చేసి శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే విద్యార్థి, దళిత, బీసీ సంఘాలను కలుపుకుని చేవెళ్లలో నిరాహార దీక్ష చేపడతామని కవేలి రాములు హెచ్చరించారు.

# గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**శంషాబాద్ మండల సర్వసభ్య సమావేశం**
**పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో శంషాబాద్ ఎంపీడీవో మున్ని అధ్యక్షతన బుధవారం శంషాబాద్ మండలం రెండవ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు ఈ సమావేశానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. సర్పంచులు కష్టపడి పనిచేసే గ్రామాన్ని అభివృద్ధి చేస్తే ప్రజలు మరోసారి కూడా అవకాశం ఇస్తారన్నారు. గ్రామంలో మౌలికవస్తుల కల్పనకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని అన్నారు. సర్పంచులు ఇప్పుడైనా ఎలాంటి అవసరం ఉన్న తనను కలిసి గ్రామ అభివృద్ధి కొరకు చర్చించాలన్నారు. అధికారులతో చర్చించి గ్రామంలో అభివృద్ధి పనులకు తన సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రభు సాగర్,ఎంపిఓ రమేష్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

సర్పంచ్ దుర్గంచెరువు మల్లేశం




**బంట్వారం 2 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని స్థానిక సర్పంచ్ దుర్గంచెరువు మల్లేశం అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,,, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో శాంత్ కుమార్, నరేష్, అనంతి, శివకుమార్, రామ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్వరలోనే వార్డు ప్రజలకు మంచినీటి కష్టాలు తీరుస్తా

పబ్లిక్ టాయిలెట్స్ మరమ్మత్తులకోసం ప్రణాళిక సిద్ధం
మున్సిపల్ కౌన్సిలర్ అనిల్ కుమార్





**తాండూరు సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి :-** మున్సిపల్ పరిధిలోని 6 వ నంబర్ వార్డులో నెలకొన్న మంచినీటి సమస్య త్వరలోనే తీరానున్నట్లు వార్డు కౌన్సిలర్ అనిల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రోజు తాండూరు మున్సిపల్ సమావేశం హాల్ జరిగిన సర్వసభ్య సమావేశంలో వార్డులో ప్రజలకు సామూహిక మరుగుదొడ్ల మరమ్మత్తులు, మంచినీటి సరఫరా వంటి సమస్యలను సమావేశం దృష్టికి తీసుకెళ్లగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సానుకూలంగా స్పందించి వార్డ్ ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించినట్లు చెప్పారు. దీంతో వార్డులో ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు అంటూ తెలిపిన తెలిపారు.

## రామేశ్వరం మందిరం ఆవరణలో కళ్యాణ మండపము కోసం భూమి పూజ చేసిన.

పార్లమెంట్ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య.



**మోమిన్ పేట్ సెప్టెంబర్(2) (ప్రజాజ్యోతి)** శ్రీ రామ లింగేశ్వరస్వామి దేవాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్య బుధవారం కళ్యాణమండపం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ మా తనయుడు ఆర్ అరుణ్ కుమార్ సూచన మేరకు, ఎన్నో రోజుల నుండి దేవాలయంలో పేదల పెళ్లిళ్లకు శుభకార్యాలకు కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు గుర్తు చేయగా శ్రావణమాసంలో భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కళ్యాణ మండపం నిర్మాణం కోసం ఎంపీ నిధుల నుండి 25 లక్షల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఈ దేవాలయం కు మి పూజ చేయడం జరిగింది వేలాదిమంది భక్తులు వచ్చి పోతుంటారని వారి కార్యక్రమాల కోసం ఈ కార్యక్రమంలో శుభకార్యాల కోసం చేసుకోవడానికి కళ్యాణ మండపం లేకపోవడం వల్ల ఈ కార్యక్రమంలో వచ్చే భక్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం స్థానిక సర్పంచ్ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ యాదవ్,జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే యాదగిరి యాదవ్, బీసీ సంఘాల నాయకులు రాజేందర్ ,అనంతయ్య బిజెపి మండల అధ్యక్షులు ఆశిరెడ్డి గ్రామ సర్పంచ్ మోమిన్ పేట గ్రామ సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ గ్రామస్తులు ఆయా గ్రామాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం...

ఏఎంసి చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి

వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి:** పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన, దివంగత మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వర్ధంతి సందర్భంగా, బుధవారం ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఉన్న ఆయన విగ్రహానికి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఆరోగ్యం, విద్య, రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత అని, ఇబ్రహీంపట్నం ఏఎంసి చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావణమోని లింగం, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎండి గౌస్ పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు నీళ్ల భాను గౌడ్, ఇందూరి శ్రీనివాస్, వర్త్య రామదాసు, ఏఎంసీ డైరెక్టర్ దొంతరమోని రాజు, పార్టీ నాయకులు పెదగారి శ్రీకాంత్, సొప్పరి రవి, కిషన్, దుబ్బాక లింగం తదితరులు పాల్గొన్నారు.

# పౌర సమస్యల పరిష్కారానికి జోనల్ కమిషనర్‌తో రాజ్ జితేందర్ నాథ్ భేటీ



**అల్వాల్ సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి** అల్వాల్, మచ్చబొల్లారం పరిధిలోని పలు కీలక పౌర సమస్యలు, అభివృద్ధి పనులపై మాజీ కార్పొరేటర్,రాజ్ జితేందర్ నాథ్ బుధవారం జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్‌ను కలిసి చర్చించారు. ఈ సందర్భంగా డివిజన్లలో నెలకొన్న సమస్యలతో పాటు ప్రతిపాదిత అభివృద్ధి పనుల వివరాలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా స్టార్మ్ వాటర్ డ్రైన్లు, పార్కుల అభివృద్ధి, క్రీడా మైదానాలు, ప్లే ఎక్విప్‌మెంట్, ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటు, సీసీ రోడ్లు తదితర మౌలిక వసతుల పనులపై చర్చించారు. ఆయా ప్రాంతాలను స్వయంగా సందర్శించి, అవసరమైన పనులకు తగిన అనుమతులు మంజూరు చేయాలని రాజ్ జితేందర్ నాథ్ జోనల్ కమిషనర్‌ను కోరారు.ఈ విషయాలపై జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రతిపాదిత పనులను పరిశీలించి, నిబంధనల మేరకు అవసరమైన అనుమతులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.డివిజన్ 190, 191 అభివృద్ధికి సానుకూలంగా స్పందించి సహకరిస్తామని హామీ ఇచ్చిన జోనల్ కమిషనర్‌కు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

# సోషల్ మీడియాలో ఒక ప్రజా ప్రతినిధిపై అభ్యంతరకర వ్యాఖ్యలు

చేసిన పోలీస్ కానిస్టేబుల్ పై వేటు వేసిన సైబరాబాద్ సీపీ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** సోషల్ మీడియాలో ఒక ప్రజా ప్రతినిధి పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు గాను 2018 బ్యాచ్ కు చెందిన ఆర్మ్డ్ రిజర్వు పోలీస్ కానిస్టేబుల్ కె. అనిల్ పై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం.రమేష్ సస్పెన్షన్ వేటు వేశారు.ప్రస్తుతం సైబరాబాద్ సిఏఆర్ నుంచి ఆర్డర్ టు సర్వ్ లో భాగం గా హైదరాబాద్ సిఏ ఆర్ హెడ్‌క్వార్టర్స్ లో విధులు నిర్వహిస్తున్న కె. అనిల్ సోషల్ మీడియాలో ప్రజా ప్రతినిధిని ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు అధికారుల దృష్టికి వచ్చింది.పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగి క్రమశిక్షణ, వృత్తిపరమైన ప్రవర్తన, గౌరవప్రదమైన వ్యవహారశైలిని పాటించాల్సి ఉంటుందని సీపీ డా. ఎం. రమేష్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాను ఉపయోగించే సమయంలో కూడా పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా, సంయమనంతో వ్యవహరించాలని సూచించారు.పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించినందుకు గాను కె. అనిల్‌పై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటూ సస్పెండ్ చేశారు.

# ఘనంగా టీపీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి,సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** టీపీసీసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే స్వయంగా రఘురాములును శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పార్టీ కోసం రఘురాములు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,నాయకులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి,జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి,తలకొండపల్లి మాజీ ఉపాధ్యక్షుడు దోకురి ప్రభాకర్ రెడ్డి,నాయకులు ఆరీఫ్,ఇమ్రాన్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలుసుకున్న మాదిగ నాయకులు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి)** అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం నిరంతరం ఉద్యమించాలని ఆయన కోరారు.బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎమ్మార్పీఎస్) మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్ పి) నూతనంగా ఎన్నికైన నాయకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులను మందకృష్ణ మాదిగ అభినందించి, సామాజిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చంపాపేట అధ్యక్షుడు బీసన్న మాదిగ, ఉపాధ్యక్షుడు మహేష్ మాదిగ, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు కాశీ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు నర్రా శ్రీనివాస్ మాదిగ, ఉపాధ్యక్షుడు గండికోట భీంరాజ్‌తో పాటు ప్రకాష్ మాదిగ, రాజు మాదిగ, సురేష్ మాదిగ, నరసింహ మాదిగ, నర్సింగ్‌రావు మాదిగ, మౌలాలి మాదిగ, చిచ్చా మాదిగ, క్రాంతికుమార్ దేవా మాదిగ, రాము, బోడగుట్ట రాజు మాదిగ, రాజుకర్, మధు, సునీల్ మాదిగ, రంగన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రజా పాలన సంబరాలు..

నియోజకవర్గంలో పథకాల అమలు కార్యక్రమాలు

ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల ప్రజా పాలనలో చేసిన అభివృద్ధి, ప్రజాసంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించాలని ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలకనుగుణంగా, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి సూచన మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని, ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి అన్నారు. ఈ మేరకు నేడు అన్ని మండలాలు, మున్సిపాలిటీ, డివిజన్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో ప్రచారం పెద్దఎత్తున ర్యాలీలు, సమావేశాలు ఏర్పాటు చేసి సంబరాలు చేయాల్సిందిగా, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నేతలను, కార్యకర్తలను కోరారు. ఈనెల 4, 5 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో, కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల ప్రజా పాలనలో చేసిన అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాల అమలు పట్ల, పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ చేసిన పాలనపట్ల సభలు, ర్యాలీలు నిర్వహించి ప్రజలకు వివరించాలని గురునాథరెడ్డి తెలిపారు. ఈ విషయంలో మండల, మున్సిపాలిటీ, డివిజన్లకు సంబంధించిన పార్టీ అధ్యక్షులు ప్రత్యేక శ్రద్ధ వహించి, పీసీసీ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.


# డంప్యాంగ్ యార్డ్ స్థలం వద్ద ఉద్రిక్తత

సర్పంచ్ రాజసులోచన పై కొందరు వ్యక్తుల బెదిరింపులు!



**షాబాద్, సెప్టెంబర్ 2:( ప్రజాజ్యోతి )** షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు గ్రామంలో డంపింగ్ యార్డ్ స్థలం వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు పనుల్లో తీవ్ర వివాదం నెలకొంది. పెద్దవేడు సర్పంచ్ చక్కటి రాజసులోచన పై కొందరు వ్యక్తులు బెదిరింపులకు దిగడంతో ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.గ్రామ సర్పంచ్ తెలిపిన వివరాల ప్రకారం... పెద్దవేడు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 90లో 02.05 సెంట్ల భూమిని ప్రభుత్వం డంప్యాంగ్ యార్డ్ కోసం కేటాయించింది. ఈ స్థలానికి కంచె (ఫెన్సింగ్) వేయాల్సిందిగా తహశీల్దార్ సూచించడంతో, సెప్టెంబర్ 1న మాజీ సర్పంచ్ కంచె పనులు ప్రారంభించేందుకు వెళ్లారు.ఈ క్రమంలో పక్క స్థలంలో ఉన్న కొంతమంది వ్యక్తులు శ్రీనివాస్ గౌడ్, నవీన్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, విఠల్ గౌడ్, మూర్తి, జగన్మోహన్ గౌడ్, కృష్ణాగౌడ్, యాదయ్య గౌడ్, వంశీ గౌడ్‌లతో పాటు మరికొందరు ఆ ప్రదేశానికి వచ్చి పనులను అడ్డుకున్నారు.షాబాద్ తహశీల్దార్ అక్కడకు చేరుకుని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, సదరు వ్యక్తులు వినకుండా బెదిరింపులకు దిగినట్లు బాధితులు తెలిపారు. “మీకు ధైర్యముంటే ఇక్కడ కంచె ఏర్పాటు చేసి చూడండి, సర్పంచ్ అని కూడా చూడకుండా నీ సంగతి చూస్తాం” అంటూ బూతులు తిడుతూ తీవ్ర స్థాయిలో హెచ్చరించారని రాజసులోచన ఆరోపించారు.ఒక ప్రజాప్రతినిధిపై ఈ విధంగా ప్రవర్తించి, ప్రభుత్వ పనులను అడ్డుకున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని కోరుతూ బాధితులు షాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.





# జలసిరి పథకం కింద నిర్మించే చేపల పెంపక చెరువుల్లో గంగపుత్రులకు అవకాశం కల్పించాలి

-మొదటిపేజీ తరువాయి

సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా జలసిరి పథకం కింద దాదాపు 50 వేల చెరువులు/పాంపాండ్లు నిర్మించనున్న నేపథ్యంలో, వాటిలో చేపల పెంపకానికి అవసరమైన అవకాశాలను గంగపుత్రులకు కల్పిస్తే తమ సాంప్రదాయ వృత్తిని కొనసాగించడంతో పాటు చేపల ఉత్పత్తి ద్వారా ఉపాధి మరియు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని రాజేష్ ఖన్నా తెలిపారు. తరతరాలుగా చేపల వేట, చేపల విక్రయం వంటి మత్స్య వృత్తులపైనే ఆధారపడి జీవిస్తున్న గంగపుత్ర కుటుంబాల్లో అనేక మంది ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కుటుంబాలకు జలసిరి పథకం ద్వారా చేపల పెంపకానికి చెరువులు, పాంపాండ్లలో అవకాశం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు రాష్ట్రంలో చేపల ఉత్పత్తిని కూడా గణనీయంగా పెంచవచ్చని వివరించారు. “జలసిరి పథకం కింద నిర్మించే నీటి వనరులు కేవలం నీటి నిల్వలకు మాత్రమే పరిమితం కాకుండా, సాంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధికి కూడా ఉపయోగపడాలి. ముఖ్యంగా నిరుపేద గంగపుత్రులకు చేపల పెంపకంలో ప్రాధాన్యత కల్పించి, వారికి శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం” అని రాజేష్ ఖన్నా అన్నారు. గంగపుత్రుల జీవనోపాధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తమ విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, జలసిరి పథకంలో గంగపుత్రులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# వీరారెడ్డిపల్లిలో వైద్యశిబిరం

ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించిన వైద్య బృందం

పారిశుధ్య వ్యవస్థను పరిశీలించిన సర్పంచ్





**తాండూరు సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి :-** మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో జిన్ గుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ సుదర్శన ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరానికి గ్రామ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ కూడా ప్రస్తుతం వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మంచిది సమస్యతో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. జ్వరము చిన్నపాటి జలుబు వంటివి వస్తే తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పలువురు గ్రామ ప్రజలకు రక్త నమూనాలు సేకరించి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఎల్టీ షఫీ, అంగన్వాడి టీచర్ సుధారాణి, ఆశ కార్యకర్తలు నాగమణి, సుజాత, గ్రామ పెద్దలు నారాయణ, తదితరులు ఉన్నారు.

# మతం మారితే కులం మారుతుందా?

మతం మారిన ఓసి, బిసి, ఎస్టీలకు లేని ఆంక్షలు కేవలం దళిత క్రైస్తవులకే ఎందుకు?

ఈనెల 4న విలేమున్ హైస్కూల్లో జరిగే దళిత క్రైస్తవులు పెద్ద ఎత్తున హాజరు కావాలి

కర్రె కిష్టప్ప, జిల్లా కన్వీనర్ కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి.



**బషీరాబాద్ సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి** సెప్టెంబర్ 4న విలేమున్ హైస్కూల్ తాండూర్ లో జరిగే సమావేశానికి దళిత క్రైస్తవులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కర్రే కిష్టప్ప జిల్లా కన్వీనర్ కుల అసమానతుల నిర్మూలన పోరాటసమితి కోరడమైనది

మతం మారిన అగ్రకులాలు ఓసి (ఈడబ్ల్యూ ఎస్ ), బీసీ, ఎస్టీలకు లేని ఆంక్షలు కేవలం దళితులు క్రిస్టియన్ లోకి మారితే ఎస్సీ హోదా, రిజర్వేషన్లు రద్దు అవుతాయని సుప్రీంకోర్టు పేర్కొనడం ఆందోళనకరమని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 మత స్వేచ్ఛకు సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ వ్యతిరేకమని దళితులు ఏ మతంలో ఉన్న వారికి వివక్ష అసమానతలు పోవడం లేదు. కనుకనే దళిత క్రైస్తవులు నిర్వహిస్తున్న చర్చిలపై మాత్రమే దాడులు జరగడం ఇందుకు నిదర్శనం అన్నారు. కావున దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, 1950 రాష్ట్రపతి ఉత్తర్వు ఆర్టికల్ 341 సవరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఈనెల సెప్టెంబర్ 4న విలియం మూన్ హై స్కూల్ తాండూర్ లో జరిగే సమావేశానికి దళిత క్రైస్తవులు పెద్ద ఎత్తున హాజరు కావాలని బుధవారం బషీరాబాద్ మండల్ అంబేద్కర్ చౌక్ కరపత్రాలు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో విజయకుమార్, శ్రీను, సతీష్ నర్సింలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా

ఆర్థిక ఇబ్బందులు రాకూడదనే సీఎంఆర్ఎఫ్ సహాయం

261 మంది పేదలకు కోటి యాభై లక్షల సహాయం అందించాం

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూరు సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి:-** పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పథకం ద్వారా ఆర్థిక సహాయం చేయడం కోసం 261 మంది లబ్ధిదారులకు 1కోటి 50 లక్షల నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. బుధవారం రోజు తాండూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బాతుల నాగరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతోమంది అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన తాండూరు నియోజకవర్గ పరిధిలోని తాండూరు, తాండూరు పట్టణం,పెద్దేముల్, యాలాల, బషీరాబాద్, మండలాలకు చెందిన 261 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 1కోటి 50 యాభై లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను మీ ముందుకు తీసుకొచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దారాసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వద్దే శ్రీనివాస్, పలువురు సర్పంచులు కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# తాండూర్ పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా

మున్సిపల్ పాలకవర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టాలి
తాండూరులోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఓపెన్ చేస్తాం
శిలాఫలకల జాతరతో సరిపెట్టుకోం
అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం
తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి






**తాండూరు సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి :-** తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజా బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశం లో 18అంశాలతో ప్రవేశ పెట్టిన ఎజెండాపై కౌన్సిల్ లో సభ్యులు చర్చించారు.
అనంతరం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాండూర్ పట్టణ అభివృద్ధిలో తాగునీటి సమస్య, విద్యా, వైద్య రంగాల అభివృద్ధిపై పలు సమావేశంలో చర్చించడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషితో తాండూర్ పట్టణానికి శాశ్వతంగా తాగునీరు అందించేందుకు రూ.110 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు.తాండూర్ పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికను కూడా అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే కొత్త పథకాలకు మద్దతుగా నిలవాల్సిన ప్రతిపక్షాలు, వాటికి తూట్లు పొడిచే విధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు.గత 30 సంవత్సరాలుగా కాగ్నా నీరు కొడంగల్ ప్రాంతానికి వెళ్తున్నాయని, ప్రస్తుతం ఉన్న తాగునీటి పథకం మరింత పురోగతి సాధించేలా ప్రభుత్వం ద్వారా అదనపు నిధులను తీసుకువచ్చామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఎక్కడికీ వెళ్లలేదని, తాండూర్‌లోనే నిర్మించి చూపిస్తామని స్పష్టం చేశారు.కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రుల యాజమా న్యాలతో కుమ్మక్కై ప్రభుత్వ ఆసుపత్రిపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.
పదేళ్ల పాలనలో ప్రభుత్వ హాస్పిటల్ లో ఐసీయూ యూనిట్ ఏర్పాటు చేయాలేకపోయరని విమర్శించారు.కౌన్సిల్ సమావేశం అంటే ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారాలు కనుగొనే వేదిక కావాలని, విమర్శలు ప్రతివిమర్శలతో కాలయాపన చేసే వేదికగా మారకూడదని అన్నారు. విద్యా వ్యవస్థపై తమ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ఏమిటో మా ప్రభుత్వంలో ఏర్పాటైన ఏటీసీ (ఏటీసీ ) సేంటర్లను చూస్తే అర్థమవుతుందని తెలిపారు.అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో బ్రేక్ పాస్ట్ (అల్పాహారం ) పథకం ప్రారంభించడం జరిగిందన్నారు.గతంలో ఎన్నికల సమయంలో శిలాఫలకాలు వేయడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు.
తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శిలాఫలకాల కంటే అభివృద్ధి పనులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఆ అభివృద్ధి పనులు ప్రజల కళ్ల ముందే కనిపిస్తున్నా యని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో కౌన్సిల్ సమావేశాలు జరిగినప్పటికీ ప్రజా సమస్యలపై సరైన చర్చలు జరిగేవి కావని, కేవలం విమర్శలు, ప్రతివిమర్శలతోనే కాలయాపన చేసేవారని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రజాక్,మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, వివిధ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు, పలు శాఖలకు చెందిన అధికారులు ఉన్నారు.

# హామీలు ఏవీ.. హామీ పత్రాలేవీ

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ధర్నా
‘బాకీ కార్డులు’ పంచుతూ నిరసన





**చేవెళ్ల సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చేవెళ్లలో బుధవారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా పార్టీ రాష్ట్ర నాయకుడు విజయ ఆర్య క్షత్రియ, చేవెళ్ల మాజీ ఇంచార్జ్ దేశమోళ్ల ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి ప్రజలకు ‘బాకీ కార్డులు’ పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ హామీలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి దేశమోళ్ల ఆంజనేయులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానినీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటి అమలులో నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. రైతు భరోసా, మహిళలకు మహాలక్ష్మి ఆర్థిక సాయం, పెన్షన్ల పెంపు, యువతకు ఉద్యోగ అవకాశాలు తదితర హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ ‘బాకీ కార్డులు’ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని ప్రభాకర్ హెచ్చరించారు. ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా తొలిరోజు చేపట్టిన కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు దూత మల్లేష్, డప్పు సువర్ణ చందు, కుర్వ మంగమ్మ మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు నరహరి రెడ్డి, నాయకులు విజయ్ భాస్కర్‌రెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, దండు సత్యం, గోనె కరుణాకర్ రెడ్డి, వంగ శ్రీధర్ రెడ్డి, శేరి రాజు, హనుమంత్‌రెడ్డి, మాధవ్ గౌడ్, ఉరడి రాంప్రసాద్, బ్యాగరి సుదర్శన్, పృథ్వీ, జంగారెడ్డి, ఎండి జహేద్, ప్రభాకర్ రెడ్డి, కడమంచి ఆనంద్, నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, రామా గౌడ్ తలారి యాదయ్య, బేగరీ మహేష్ కసిర వెంకటేష్, తోట చంద్రశేఖర్ బేగరీ నరసింహులు, చాకలి కృష్ణ పాండు, వెంకటేష్, బొట్టు హనుమంత్ రెడ్డి, ముకుందం గౌడ్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అవసరం

:-డాక్టర్ భారతి కులకర్ణి, డైరెక్టర్ ఐసీఎంఆర్--ఎన్ఐఎన్
హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్--నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌ను సందర్శించిన ఉత్తరాఖండ్ మీడియా బృందం




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి): ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) నిర్వహిస్తున్న హైదరాబాద్ ప్రెస్ టూర్‌లో భాగంగా ఉత్తరాఖండ్‌కు చెందిన 15 మంది సభ్యుల మీడియా ప్రతినిధి బృందం ఈ రోజు హైదరాబాద్‌లోని ఐసీఎంఆర్--నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఐసీఎంఆర్--ఎన్ఐఎన్)ను సందర్శించింది. పోషకాహార పరిశోధన, ప్రజారోగ్య అవగాహన కోసం ఆ సంస్థ చేసిన మార్గదర్శక కృషి సహా... జాతీయ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలకు అవసరమైన సమాచారాన్ని అందించడంలో దాని పాత్రను గురించి పాత్రికేయులకు ఈ పర్యటన ఆచరణాత్మక అవగాహన కలిగించింది. ప్రతినిధి బృందాన్ని ఉద్దేశించి ఐసీఎంఆర్--ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ భారతి కులకర్ణి మాట్లాడుతూ... ఆహార కూర్పు, పోషక అవసరాలు, ఆహార మార్గదర్శకాలపై శాస్త్రీయ ఆధారాలను రూపొందించడంలో తమ సంస్థ కార్యకలాపాలను వివరించారు. దేశీయ ఆహార పదార్థాల్లోని శక్తి, ప్రోటీన్, సూక్ష్మపోషకాలు, ఖనిజాల వివరాలను తెలియజేసే సమగ్ర పోషకాహార సమాచారాన్ని ఇండియన్ ఫుడ్ కంపోజిషన్ టేబుల్స్ (ఐఎఫ్‌సీటీ) అందిస్తాయన్నారు. ఈ పట్టికలు పరిశోధకులకు, ఆహార పరిశ్రమకు, ప్రజారోగ్య విధాన రూపకర్తలకు కీలకమైన రిఫరెన్స్ మెటీరియల్‌గా ఉపయోగపడతాయని డాక్టర్ భారతి వివరించారు.భారత చట్టబద్ధమైన పోషకాహార కార్యక్రమాలకు పునాదిగా నిలుస్తూ... వివిధ శారీరక వర్గాలు, వయస్సుల వారిలో పోషకాహార ప్రాథమిక స్థాయిలను నిర్వచించే భారతీయుల పోషకాహార అవసరాలు-సిఫార్సు చేసే ఆహార భత్యాలు (ఆర్‌డీఏల) ప్రాముఖ్యతను డాక్టర్ కులకర్ణి ప్రముఖంగా ప్రస్తావించారు.
భారతీయుల కోసం ఆహార మార్గదర్శకాలు (డీజీఐ)లోని కీలక సూత్రాలను ప్రస్తావిస్తూ... చిన్నతనం నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని డాక్టర్ కులకర్ణి సూచించారు. రెండు సంవత్సరాల్లోపు వయస్సు గల పిల్లలకు అదనపు చక్కెర అస్సలు ఇవ్వకూడదని సూచించే మార్గదర్శకాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు.పోషకాహార లోపం వల్ల కలిగే రెండు రకాల దుష్ప్రభావాలను గురించి ప్రస్తావిస్తూ... ఆధునిక జీవనశైలితో పాటు కొవ్వు, చక్కెర, ఉప్పు అధికంగా ఉండే ఆహార పదార్థాలను (హెచ్‌ఎఫ్‌ఎస్‌ఎస్) మితిమీరి తీసుకోవడం వల్ల ముఖ్యంగా పిల్లల్లో అధిక బరువు, ఊబకాయం వంటి సమస్యలు అధికంగా పెరుగుతున్నాయని డాక్టర్ కులకర్ణి ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార భద్రత, పోషకాహార భద్రత మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని చూపుతూ... కేవలం ఆహారం అందుబాటులో ఉండటం మాత్రమే పోషకాహార శ్రేయస్సుకు హామీనివ్వదని ఆమె వ్యాఖ్యానించారు. ఆహార వైవిధ్యం, ప్రవర్తనా మార్పు అనేవి ప్రజారోగ్యానికి అనివార్యమైన స్తంభాలని ఆమె స్పష్టం చేశారు.
ఉత్తరాఖండ్‌కు చెందిన మండువా, ఝంగోరా, చోళై, కోడా వంటి దేశీయ పంటలు, చిరుధాన్యాల ద్వారా లభించే నిర్దిష్ట పోషక విలువల వివరాలను స్పష్టంగా అంచనా వేయడం కోసం వాటిపై పరిశోధనలు కొనసాగుతున్నాయని డాక్టర్ కులకర్ణి పేర్కొన్నారు. రక్తహీనత సమస్య తగ్గింపుపై రాగి (ఫింగర్ మిల్లెట్) వినియోగం ప్రభావాన్ని అంచనా వేసే వైద్యపరమైన, విశ్లేషణాత్మక అధ్యయనాలు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని ఆమె తెలిపారు. ప్రయోగశాల సందర్శనలు, సాంస్కృతిక పర్యటన ఐసీఎంఆర్--ఎన్ఐఎన్‌లోని అధునాతన ప్రయోగశాల సదుపాయాలను జర్నలిస్టులు సందర్శించారు. ఆహార విశ్లేషణ, లిపిడ్ కెమిస్ట్రీలో జరుగుతున్న నిరంతర పరిశోధనలను పరిశీలించిన మీడియా ప్రతినిధులు పరిశోధకులతో సంభాషించారు. అనంతరం, పర్యటనలోని సాంస్కృతిక విభాగంలో భాగంగా ప్రతినిధి బృందం సాలార్ జంగ్ మ్యూజియాన్ని సందర్శించింది. హైదరాబాద్ చారిత్రక వారసత్వం, పురావస్తు సేకరణల గురించి మీడియా ప్రతినిధులకు అవగాహన కల్పించారు.

## విద్యార్థులకు యూనిఫామ్ అందజేత

బాగా చదువుకొని పాఠశాలకు అమ్మానాన్నలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి
తోర్మామిడి సర్పంచ్ ఏం,సంజీవయ్య




**బంట్వారం 2 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని తుర్మామిడి గ్రామంలో బుధవారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో స్థానిక సర్పంచ్ ఏం, సంజీవయ్య విద్యార్థులకు యూనిఫామ్ అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,,, బాగా చదువుకొని పాఠశాలకు అమ్మానాన్నలకు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

ఆరు గ్యారెంటీలపై విమర్శల హస్త్రం
ఇందిరా చౌక్ వద్ద భారీ బ్యానర్ తో మానవహారం
ప్రజలను మోసగించే అధికారంలోకి వచ్చారు
తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి




**తాండూరు సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి :-** గత సార్వత్రిక ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఘాటైన విమర్శలు చేశారు. బుధవారం రోజు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసం నుండి ర్యాలీగా తరలివచ్చిన కార్యకర్తలు ఇందిరా చౌక్ వద్ద భారీ బ్యానర్ తో మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు 100 రోజుల్లోనే అమలు చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రస్తుతం వెయ్యి రోజులు పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటి వరకు చూసాం ఇకనుంచి ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేంతవరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాయమాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టే విధంగా సొంత లాభం కోసమే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. వెయ్యి రోజుల కాలంలో వితంతువులకు వికలాంగులకు గీత కార్మికులకు చెల్లించవలసిన పెన్షన్ డబ్బులు బాకీ పడ్డారని ప్రభుత్వం పై విమర్శల హస్త్రం కురిపించారు. ఇక ఈ నెల 8 వరకు తాండూర్ నియోజకవర్గంలోని అన్ని మండలంల్లోని ప్రజల ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోట్రికా విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీప నర్సింలు, పలువురు కార్యకర్తలు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రైతుల బాంధవుడు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి

మండల కేంద్రంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నేతలు



**ధారూర్, సెప్టెంబర్ 02( ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 17 వర్ధంతి సందర్భంగా ఆ మహానేత చిత్ర పటానికి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో డాక్టర్ వైఎస్సార్ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేసుకున్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పేదలకు గృహ నిర్మాణం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచిన ప్రజానాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, డిసిసి కార్యదర్శి బాబా ఖాన్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి.మల్లేష్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి దావూద్, మాజీ ఉపసర్పంచ్ యూనుస్ ఇబ్రహీం, వార్డ్ సభ్యులు శ్రీశైలం, జాకీర్,వైయస్సార్ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# బాలల అభివృద్ధి సంరక్షణకు అంకురా--న్యూ హొరైజన్స్ భాగస్వామ్యం

**బాలల అభివృద్ధి సంరక్షణకు అంకురా--న్యూ హొరైజన్స్ భాగస్వామ్యం**



**హైదరాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి,** సెప్టెంబర్ 2: హైదరాబాద్‌లో చిన్నారులకు సమగ్ర బాలల అభివృద్ధి సేవలను మరింత చేరువ చేసేందుకు అంకురా హాస్పిటల్స్ ఫర్ ఉమెన్ & చిల్డ్రన్, న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ భాగస్వామ్యాన్ని ప్రారంభించాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా గచ్చిబౌలి, కేపీహెచ్‌బీలోని అంకురా హాస్పిటల్స్ యూనిట్లలో న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్లను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను అంకురా హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు వున్నం, న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ సమీర్ హెచ్. దల్వాయి లతో కలిసి అల్లు స్నేహా రెడ్డి ప్రారంభించారు. ఈ భాగస్వామ్యం ద్వారా అంకురా హాస్పిటల్స్‌కు చెందిన సమగ్ర వైద్య సేవల వ్యవస్థ, న్యూ హొరైజన్స్‌కు చెందిన బాలల అభివృద్ధి రంగంలోని ప్రత్యేక నైపుణ్యం ఒకే వేదికపైకి రానుంది. నవజాత శిశువులు, చిన్నారులు, కౌమారదశలో ఉన్న పిల్లలకు అభివృద్ధి, ప్రవర్తన, భావోద్వేగం, కమ్యూనికేషన్ తదితర అంశాల్లో అవసరమైన ప్రత్యేక సేవలు అందుబాటులోకి రానున్నాయి.

2003లో ముంబైలో ప్రారంభం న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ 2003లో ముంబైలో ప్రారంభమై, బాలల అభివృద్ధి రంగంలో ప్రత్యేక సేవలను అందిస్తూ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ముంబైలో ఏడు శాఖలతో పాటు వడోదరలోనూ కేంద్రాన్ని నిర్వహిస్తోంది. ఆన్‌లైన్ ద్వారా కూడా సేవలను అందిస్తోంది. ఆటిజం, ఏడీహెచ్‌డీ, సెరెబ్రల్ పాల్సీ, డౌన్ సిండ్రోమ్, అభ్యసన సమస్యలు, ఇతర న్యూరో-డెవలప్‌మెంటల్ సమస్యలు ఎదుర్కొంటున్న పిల్లల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలను సంస్థ నిర్వహిస్తోంది.

వివిధ విభాగాల నిపుణులతో సేవలు గచ్చిబౌలి, కేపీహెచ్‌బీలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో డెవలప్‌మెంటల్ పీడియాట్రిషియన్లు, ఆక్యుపేషనల్ థెరపిస్టులు, ఫిజియోథెరపిస్టులు, క్లినికల్, కౌన్సెలింగ్ సైకాలజిస్టులు, ప్రత్యేక విద్యా నిపుణులు, స్పీచ్, లాంగ్వేజ్ అండ్ కమ్యూనికేషన్ థెరపిస్టులు సేవలు అందించనున్నారు. పిల్లల అభివృద్ధి అవసరాలను ముందుగానే గుర్తించడం, వారి సామర్థ్యానికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించడం, తల్లిదండ్రులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడం ఈ కేంద్రాల ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ఒకే కేంద్రంలో వైద్య, చికిత్సా, అభివృద్ధి సంబంధిత వివిధ విభాగాల నిపుణుల సేవలు అందుబాటులో ఉండటంతో కుటుంబాలు వేర్వేరు ప్రాంతాల్లోని నిపుణులను సంప్రదించాల్సిన అవసరం తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు.

**పిల్లలకు సరైన సమయంలో సరైన సేవలు అందాలి: డాక్టర్ కృష్ణ ప్రసాద్**

అంకురా హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు వున్నం మాట్లాడుతూ ప్రతి చిన్నారికి సరైన సమయంలో సరైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. పిల్లల శారీరక ఆరోగ్యంతో పాటు వారి అభివృద్ధి, భావోద్వేగ అవసరాలను కూడా సమగ్రంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌తో భాగస్వామ్యం ద్వారా వివిధ రంగాలకు చెందిన నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చామని తెలిపారు. గచ్చిబౌలి, కేపీహెచ్‌బీ కేంద్రాల ద్వారా హైదరాబాద్‌లోని కుటుంబాలకు సమగ్ర బాలల అభివృద్ధి సంరక్షణను మరింత సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. పిల్లలు అవసరమైన ప్రత్యేక సహాయాన్ని పొందుతూ తమ పూర్తి సామర్థ్యాన్ని సాధించేలా సహకరించడమే తమ ఉద్దేశమని పేర్కొన్నారు.

**హైదరాబాద్‌కు విస్తరించడం ఆనందంగా ఉంది: డాక్టర్ సమీర్ దల్వాయి**

న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు, డైరెక్టర్, డెవలప్‌మెంటల్ పీడియాట్రిషియన్ డాక్టర్ సమీర్ దల్వాయి మాట్లాడుతూ ముంబైలో 24 సంవత్సరాలుగా బాలల అభివృద్ధి రంగంలో కొనసాగిస్తున్న తమ సేవలను హైదరాబాద్‌కు విస్తరించడం ఆనందంగా ఉందన్నారు. భారతీయ కుటుంబాల అవసరాలకు అనుగుణంగా తమ 150 మంది నిపుణులతో కూడిన బృందం న్యూ హొరైజన్స్ డెవలప్‌మెంటల్ ప్రోగ్రామ్‌ను రూపొందించినట్లు తెలిపారు. అంకురా హాస్పిటల్స్‌తో భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌లో మరింత మంది పిల్లలకు ప్రత్యేక సేవలు అందించే అవకాశం లభించిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై తమను ప్రోత్సహించిన అల్లు స్నేహా రెడ్డికి, భాగస్వామ్యానికి సహకరించిన అంకురా హాస్పిటల్స్‌కు డాక్టర్ సమీర్ దల్వాయి కృతజ్ఞతలు తెలిపారు.

**ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు సేవలు**

గచ్చిబౌలి, కేపీహెచ్‌బీలోని న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్లు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తాయి. హైదరాబాద్‌లో బాలల అభివృద్ధి సేవలకు ప్రాప్యతను మరింత పెంచడంతో పాటు, పిల్లలు, వారి కుటుంబాలకు సమన్వయంతో కూడిన వైద్య, చికిత్సా, అభివృద్ధి సేవలను అందించడంలో ఈ కేంద్రాల ప్రారంభం కీలక ముందడుగుగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# ఉప్పల్ బగాయాత్ వంజర సంఘం ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర రైస్ మిల్లర్స్ సంక్షేమ సంఘం సమావేశం







**ఉప్పల్,సెప్టెంబర్2,ప్రజాజ్యోతి:** తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలు, నిర్ణయాల కారణంగా రైస్ మిల్లింగ్ పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఉప్పల్ భగాయత్ లో తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాడి గణపతి రెడ్డి ఆధ్వర్యంలో అత్యవసర రాష్ట్ర స్థాయి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.రైస్ మిల్లింగ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లాల లోని మిల్లర్ల యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంగా తమ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి ఆశించిన స్పందన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నిసార్లు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా"చెవిటివాడి చెవిలో శంఖం ఊదినట్టుగానే" పరిస్థితి ఉందని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇప్పటివరకు తమ సమస్యల్లో ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని అన్నారు. పరిశ్రమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రైస్ మిల్లింగ్ రంగాన్ని కాపాడేందుకు సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు అసోసియేషన్ ప్రకటించింది.

అందులో భాగంగా వారం రోజుల్లో ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించింది.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైస్ మిల్లింగ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.6వ తారీకు లోపు ప్రభుత్వం దిగి రాకపోతే, 6న ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా చేస్తాము.ఇంకా ప్రభుత్వం దిగి రాకపోతే,11 నుండి రైస్ మిల్లులు రాష్ట్రవ్యాప్తంగా బంధు ప్రకటిస్తాము.ఈ కార్యక్రమానికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లో ఈసీ మెంబర్ ఎండీ రఫిక్, వివిధ జిల్లాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలు, తదితరులు 1500మంది పాల్గొన్నారు.

# నకిలీ కరెన్సీ ముఠా గుట్టురట్టు.. ముగ్గురు అరెస్ట్




**హైదరాబాద్ ప్రజాజ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 2** : నగరంలో నకిలీ భారతీయ కరెన్సీ నోట్లను తయారు చేసి చలామణి చేస్తున్న ముఠా గుట్టును కమిషనర్ టాస్క్‌ఫోర్స్ షామ్‌షాబాద్ జోన్ బృందం, బాలాపూర్ పోలీసులు సంయుక్తంగా రట్టు చేశారు. నకిలీ నోట్ల తయారీ, చలామణికి పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 2,91,100 విలువైన నకిలీ కరెన్సీ నోట్లు, నకిలీ నోట్ల తయారీకి ఉపయోగించిన పలు పరికరాలు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం చింతల్ తండా, వడ్డిపట్లకు చెందిన రామావత్ రాము అలియాస్ మహమ్మద్ (36), రామావత్ మోతీలాల్ (35), రామావత్ గాంధీ (19) నకిలీ నోట్ల తయారీ, చలామణికి పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈ కేసులో నాగోల్, బండ్లగూడకు చెందిన సుధీర్ జాన్ చెలా అలియాస్ వంశీ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. రాము జొమాటో డెలివరీ బాయ్‌గా, మోతీలాల్ రాపిడో డ్రైవర్‌గా, గాంధీ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ, ఆర్థిక సమస్యల కారణంగా అక్రమ మార్గంలో డబ్బు సంపాదించేందుకు రాము ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో తన బంధువు మోతీలాల్‌తో కలిసి యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ కరెన్సీ తయారీకి సంబంధించిన వీడియోలను చూసి ఆ విధానాన్ని నేర్చుకున్నట్లు పేర్కొన్నారు. మోతీలాల్‌కు ఆన్‌లైన్‌లో నకిలీ కరెన్సీ తయారీకి సంబంధించిన సమాచారం లభించడంతో అందులో ఉన్న ఫోన్ నంబర్‌ను సంప్రదించి, నకిలీ నోట్లు తయారు చేసేందుకు అవసరమైన రంగు ప్రింటర్, స్కానర్, బాండ్ పేపర్లు తదితర సామగ్రిని సమకూర్చుకున్నట్లు తెలిపారు. అనంతరం ముగ్గురూ కలిసి నకిలీ భారతీయ కరెన్సీ నోట్లను తయారు చేసినట్లు పోలీసులు తెలిపారు. అసలు నోట్లను పోలిన విధంగా నకిలీ నోట్లను తయారు చేయడంతో పాటు వాటర్‌మార్క్ మాదిరి గుర్తులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తయారు చేసిన నకిలీ నోట్లను రాత్రి వేళల్లో వైన్ షాపులు, కూరగాయల మార్కెట్లలో తక్కువ మొత్తాల్లో చలామణి చేసినట్లు తెలిపారు. అలాగే రామావత్ గాంధీ ద్వారా మరిన్ని నకిలీ నోట్లను మార్కెట్‌లో చలామణి చేసేందుకు ప్రయత్నించినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు. నిందితుల వద్ద నుంచి 500 రూపాయల విలువైన 437 నకిలీ నోట్లు, 100 రూపాయల విలువైన 648 నకిలీ నోట్లు, 200 రూపాయల విలువైన 39 నకిలీ నోట్లు కలిపి మొత్తం రూ. 2,91,100 నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు నకిలీ రూ. 500 నోట్ల బండిళ్లు, పిల్లల బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరుతో ఉన్న నకిలీ నోట్ల బండిళ్లు, ఎప్సన్ రంగు ప్రింటర్, రంగు స్కానర్, లామినేటర్, పేపర్ కట్టర్, వివిధ రంగుల ద్రావణాలు, తెల్ల కాగితాల బండిళ్లు, గాంధీ చిత్రాలతో ముద్రించిన బాండ్ పేపర్లు, వాటర్‌మార్క్ పేపర్లు, ఇనుప స్కేల్, గ్లాస్, ఐదు ప్యాకెట్ల గ్రీన్ కలర్ ర్యాపింగ్ పేపర్లు, మూడు స్మార్ట్‌ఫోన్లు, టీజీ 07 బీఈ 9434 నంబర్ గల ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను, స్వాధీనం చేసుకున్న సామగ్రిని తదుపరి దర్యాప్తు నిమిత్తం బాలాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుల గత చరిత్రపై కూడా పోలీసులు విచారణ చేపట్టారు. ప్రధాన నిందితుడు రామావత్ రాముపై గతంలో నల్గొండ మహిళా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు వెల్లడించారు. ఈ నిందితుల అరెస్టు ఆపరేషన్‌లో కమిషనర్ టాస్క్‌ఫోర్స్ షామ్‌షాబాద్ జోన్ ఇన్‌స్పెక్టర్ డి. కృష్ణమోహన్, బాలాపూర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐ కె. మాన్సూర్ అలీతో పాటు షామ్‌షాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్, బాలాపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**తాండూరు సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి :-** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్సార్ వర్ధంతి వేడుకలు తాండూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాతుల నాగరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు వెలకట్టలేనివని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ రెడ్డి, నాయకులు బాల్రెడ్డి, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు కంజర్ల విజయలక్ష్మి శ్రీమంత కానుక

గర్భిణీ స్త్రీల సంరక్షణయే తమ ధ్యేయం

శ్రీమంతల వేడుకలో కంచర్ల విజయలక్ష్మి



**యాలాల సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి** యాలాల మండల పరిధిలోని కోకట్ గ్రామంలో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీమంత కనక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కానుకను కంజర్ల విజయలక్ష్మి అందజేశారు.గ్రామంలో మొత్తం 25 మంది గర్భిణీ స్త్రీలకు గడపగడపకు వెళ్లి శ్రీమంత కానుకను అందజేశారు.ఈ సందర్భంగా కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ అధినేత కంజర్ల విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల యొక్క సంరక్షణ యొక్క దేయమని పిలుపునిచ్చారు.గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కానుకను అందించడంలో తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సంగం మాజీ అధ్యక్షులు అక్బర్ బాబా,మాజీ ఎంపీటీసీ శంకర్,భీమ్ భరత్, ప్రకాష్ గౌడ్,అనిల్ గౌడ్,ఎల్లేష్,అన్వర్ కొకట్ వార్డు సభ్యులు ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడొద్దు.. స్వయం ఉపాధితో ఎదగాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య



**మోమిన్‌పేట్. సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ కాలం వృథా చేసుకోకుండా యువత స్వయం ఉపాధిని ఎంచుకుని సొంత కాళ్లపై నిలబడాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. బుధవారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని ఏజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకున్న సాయి అరవింద్ గౌడ్‌ను అభినందించారు.మోమిన్‌పేట్‌లో నిరుపయోగంగా ఉన్న వసతి గృహాన్ని గ్రామపంచాయతీ కార్యాలయానికి వినియోగించుకునేందుకు అనుమతించాలని సర్పంచ్ సంధ్యా సుభాష్ గౌడ్ కోరగా, కృష్ణయ్య వెంటనే స్పందించి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారితో ఫోన్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దబ్బని వెంకట్, వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది బదిలీలను తాత్కాలికంగా వాయిదా వేయాలని విజ్ఞప్తి




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ సిబ్బంది బదిలీలను తాత్కాలికంగా వాయిదా వేయాలని విజ్ఞప్తి.సైబరాబాద్ పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్,కలిసి ప్రస్తుతం విద్యా సంవత్సరం మధ్యలో ఉన్నందున పోలీస్ సిబ్బంది బదిలీలను తాత్కాలికంగా వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు.పిల్లల స్కూల్ ఫీజులు, అడ్మిషన్లు ఇప్పటికే పూర్తయిన నేపథ్యంలో ఈ సమయంలో బదిలీలు జరిగితే సిబ్బంది ఆర్థికంగా, కుటుంబపరంగా పిల్లల విద్యాపరంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని కమిటీ వివరించింది. అలాగే త్వరలో జరగనున్న గణేష్ ఉత్సవాల బందోబస్తు విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు కూడా ప్రస్తుతం బదిలీలను నిలిపివేయడం అవసరమని కోరారు.ఈ విజ్ఞప్తిపై కమిషనర్ ఆఫ్ పోలీస్ డా.ఎం. రమేష్, ఐపీఎస్., సానుకూలంగా స్పందించి, విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా డీసీపీ (అడ్మిన్) టి. అన్నపూర్ణ, ఐపీఎస్, ట్రెజరర్ జి. మల్లేశం, ఎస్ఐ, డైరెక్టర్లు ఎ. రాజేందర్, పిసి, బి. బలవంత రెడ్డి, హెచ్ సి, సి.మల్లేశం, హెచ్ సి,పి. అశోక్, ఏఆర్ పిసి,జె. రాజిని, ఏ ఆర్ డబ్ల్యు పి సి,డి.పద్మలత పాల్గొన్నారు.

# 420 హామీల అమలుకు జవాబు చెప్పాలి మాజీ మంత్రి మల్లారెడ్డి

**పీర్జాదిగూడలో కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ నిరసన**

**420 మీటర్ల ఫ్లెక్సీతో ర్యాలీ.. ప్రజలకు బాకీ కార్డుల పంపిణీ**



మేడిపల్లి (ప్రజా జ్యోతి) : ఎన్నికల సమయంలో ఆకాశాన్నంటే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వెయ్యి రోజుల పాలన పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మండిపడ్డారు. హామీల అమలును గాలికొదిలేసి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ 420 మీటర్ల భారీ ఫ్లెక్సీతో ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ అమలు చేయాల్సిన పథకాలు, ఇంకా బాకీగా ఉన్న హామీల వివరాలతో బాకీ కార్డులు, కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.

మల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలను నమ్మించేందుకు కాంగ్రెస్ నాయకులు ఎన్నో హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు. తాగునీరు, విద్యుత్ వంటి కనీస అవసరాల విషయంలో కూడా ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. "హామీల పేరుతో ఓట్లు అడిగి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మరిచిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతి గల్లీలో నిలదీస్తాం" అని హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 420 హామీల్లో ఎన్ని అమలయ్యాయి? ఎన్ని అటకెక్కాయి? ప్రజలకు స్పష్టమైన జవాబు చెప్పాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు. హామీల అమలు వైఫల్యాలు, ప్రజా సమస్యలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు. మాజీ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను ప్రజల ఎదుట ఉంచి, వాటి వాస్తవ అమలు పరిస్థితిని తెలియజేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. వెయ్యి రోజుల పాలనలోనూ హామీలు నెరవేర్చకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. రాబోయే ఏడు రోజుల పాటు రోజుకో నిరసన కార్యక్రమం చేపట్టి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. హామీల బాకీ తీర్చే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్‌రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్‌రెడ్డి, కౌడే పోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్‌రెడ్డి, యువజన అధ్యక్షులు ప్రభు, జావీద్‌ఖాన్, శ్యామల శ్రీనివాస్, యూబీఏ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఇల్లులే టార్గెట్ గా సిఎంసి కమిషనర్ కూల్చివేతలు

**అయ్యప్ప సొసైటీ లోని అక్రమ కట్టడాలు కనిపించడం లేదా మిద్దెల**



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూపాయి రూపాయి సంపాదించి పల్లెటూర్లలోని తమ భూములను ఇల్లుల స్థలాలను అమ్ముకొని పట్నం వలస వచ్చి తెలిసో తెలియకనో 40 50 60 70 గజాల పాత ఇల్లులు స్థలాలు ఇల్లులు కొనుక్కొని ఇల్లు కట్టుకుంటే కట్టుకునేటప్పుడు తమరి అధికారులు వచ్చి స్లాబ్ కి ఇంత ఫ్లోర్ కి ఇంత అని తీసుకొని ఏమి అనలేక ఇప్పుడు మాత్రం కట్టిన ఇల్లులను కులగోడుతున్నారు ఇది ఎంతవరకు సబబు తమరికి గరీబోళ్లే కనిపిస్తున్నారా మరి అయ్యప్ప సొసైటీలో ఎలాంటి అనుమాత్రులు లేకుండా దాదాపు 4 వేల గజములలో 11 అంతస్తుల భవనములు నిర్మిస్తున్నారు వారిని మాత్రం ఏమీ అనటం లేదు ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి తమరు భయపడుతున్నారా లేదా రాజకీయ నాయకుల వత్తిళ్లకు భయపడుతున్నారని మేము మీడియా ద్వారా తమరిని కోరుచున్నాము గతంలో తెలిసో తెలియకను ఇల్లులను నిర్మించుకున్నారు తమరు తీసుకున్న నిర్ణయం మేము స్వాగతిస్తున్నాం కానీ ఇప్పటినుండి 75 గజముల లోపు స్థలాలలో మూడు అంతస్తులకే పరిమితం చేసి తమరు పత్రిక ముఖంగా ప్రకటన చేసి ప్రజలకు తెలియపరిచి వారి రక్తం మాంసాలతో నిర్మించుకున్న ఇల్లులను కుల కొట్టకుండా వారికి ముందే తెలియజేసినచో అంతే నిర్మించుకొని జీవిస్తారు కావున వెంటనే తమరి నిర్ణయాన్ని ఒకసారి ఆలోచించి గరీబోళ్ల జోలికి రాకుండా ఎవరైతే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించి అమ్ముతున్నారో అంటే వ్యాపారం చేస్తున్నారు వారికి ఎలాంటి హెచ్చరికలు లేకుండా వెంటనే కులగోట్టాలని పత్రిక ముఖంగా తమరికి మనవి చేస్తున్నాను దయచేసి గారిబోళ్లను బతకనీయండి అని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే మీ మిద్దెల మల్లారెడ్డి కోరుచున్నాడు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం విద్యార్థుల ప్రాచ్య లిఖిత గ్రంథాలయ సందర్శన

**ఉప్పల్,సెప్టెంబర్2,ప్రజాజ్యోతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రాచ్య లిఖిత గ్రంథాలయము పరిశోధనా లయంను బుధవారం ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం విద్యార్థులు సందర్శించారు సందర్శనని ప్రిన్సిపాల్ డా.కె. విజయ్ కుమార్ ప్రారంభించగా, తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేశారు.ఈ సందర్శనలో సంస్థ పూర్వ సంచాలకులు డాక్టర్ పాలెపు సుబ్బారావు ,అదనపు సంచాలకులు, సంస్కృత పరిశోధకులు టి.అరుణ , తెలుగు పరిశోధకులు ఎం వాసంతి, మెట్టు వెంకట నారాయణ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వ్రాతప్రతులపై అవగాహన సదస్సు మరియు ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆయన 18 రకాల ప్రాచీన వ్రాతప్రతులపై (తాళపత్రాలు, పేపర్ పత్రాలు) పూర్తి సమాచారాన్ని పిపిటి ద్వారా అందిస్తూ,వాటి చారిత్రక ప్రాముఖ్యతను వివరించారు.

వ్రాతప్రతులుఉర్దూ,అరబిక్, పర్షియన్,సంస్కృతం,తెలుగు వంటి విభాగాలకు చెందినవని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా,ఈ గ్రంథాలయం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,వ్రాతప్రతుల సంరక్షణ, డిజిటలైజేషన్,



పరిశోధనలకు అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులకు పరిచయం చేశారు."ప్రాచీన వ్రాతప్రతులు-మన సాంస్కృతి క వారసత్వానికీ, చరిత్రకీ, భాషా వైవిధ్యానికీ సజీవ, శాశ్వత సాక్ష్యాలు!"అని తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు ప్రాచీన వ్రాతప్రతుల రూపకల్పన, వాటి భౌతిక స్వరూపం, భాషా వైవిధ్యం, చారిత్రక నేపథ్యం వంటి ఎన్నో కొత్త విషయాలను తెలుసుకున్నారు.ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ "విద్యార్థుల ఆసక్తిని ప్రశంసిస్తూ,ఇలాంటి సాంస్కృతిక సందర్శనలు విద్యార్థులలో చరిత్ర పట్ల అవగాహనని పెంపొందిస్తాయని, పరిశోధన దృక్పథంను బలపరుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల జిజ్ఞస పుస్తకపఠనంతో మాత్రమే కాదు, సందర్శన అనుభవాల ద్వారా కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రాచ్య లిఖిత గ్రంథాలయ సందర్శన విద్యార్థులకు ఒక అరుదైన అవకాశమనీ, ఈ భవిష్యత్తు తరాలకు మన ఘనమైన వారసత్వ సంపదని అందించడం, దీనిని కాపాడటం మనందరి బాధ్యత" అన్నారు.విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ సందర్శన తమకు సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంచిందని పేర్కొన్నారు. మానవల్లి రామకృష్ణ, విశ్వనాథ సత్యనారాయణ, వేటూరి ప్రభాకరశాస్త్రి,చిలుకూరి నారాయణరావు,రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, దివాకర్ల తిరుపతి శాస్త్రి, బండారు తమ్మయ్య, వేదం వెంకటరాయ శాస్త్రి, చిలుకూరి వీరభద్రరావు, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి, సిపి బ్రౌన్ దొర, మదనాపంతుల సత్యనారాయణ శర్మ మొదలగు సుప్రసిద్ధ తెలుగు గ్రంథ పరిష్కర్తలు, పరిశోధకుల గురించి తెలుసుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా.సిహెచ్ సత్యనారాయణ, అకడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత, పి.విజయ్ కుమార్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# వ్యాసరచన పోటీలు బహుమతుల ప్రధానం

**ఆజాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు**

**ఆలోచన శక్తిని పెంపొందించేందుకే పోటీలు**

**ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంతోష్ గుప్తా**



**యాచారం, సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి):** గత నెల ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆజాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ బుధవారం పాఠశాల ఆవరణలో బహుమతుల ప్రధానం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీసేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు చెప్పారు. విద్యార్థుల్లో ఆలోచన శక్తిని పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ఈ పోటీలు దోహదపడతాయన్నారు. విద్యార్థులు లక్ష్యం సిద్ధించేలా కష్టపడి చదివి ఉన్నతంగా రాణించాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంతోష్ గుప్తా, వైస్ ప్రెసిడెంట్ తలారి మహేందర్, టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి.. రత్నం

**కేఎస్ రత్నం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**





**చేవెళ్ల సెప్టెంబర్ 02(ప్రజా జ్యోతి):** పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవలందించిన నాయకుడిగా కేఎస్ రత్నంకు ప్రత్యేక గుర్తింపు ఉందని వారు పేర్కొన్నారు. పేదల కష్టాల్లో అండగా నిలుస్తూ.. బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. కేఎస్ రత్నం జన్మదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మొయినాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లారు. రత్నంకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో రత్నం మరింత కాలం కొనసాగాలని ఎంపీ కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. "అన్నా.. అంటే నేనున్నాను" అంటూ ప్రజలకు భరోసా కల్పించే ఆత్మీయ నాయకుడిగా రత్నం నిలిచారని పేర్కొన్నారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్, వెంకట్‌రామ్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నాగరాజు, జయసింహారెడ్డి, బీజేపీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# 7వ స్టాండింగ్ కమిటీ సమావేశం కీలక అభివృద్ధి ప్రతిపాదనలకు ఆమోదం

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) 7వ సాధారణ స్టాండింగ్ కమిటీ సమావేశం నేడు జయేష్ రంజన్,ఐఏఎస్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఒ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సీఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్లు వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు.పట్టణ మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ, బాలల అనుకూల పాలన, క్రీడా మౌలిక సదుపాయాలు మరియు ప్రజా సేవలకు సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.ఆమోదించిన ముఖ్య ప్రతిపాదనలు

బర్లకుంట, శ్రీరామ్‌నగర్, శేరిలింగంపల్లి లో పర్యావరణహిత కార్యక్రమాలను నియంత్రిత పద్ధతిలో నిర్వహించేందుకు ప్రతిపాదనలు. స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 కింద అమీన్‌పూర్‌లో రోజుకు 50 టన్నుల సామర్థ్యంతో బయో-మీథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటు. పారిశుద్ధ్య సేవలను బలోపేతం చేసేందుకు మెకనైజ్డ్ రోడ్ స్వీపింగ్ వాహనాలు, ట్రక్-మౌంటెడ్ స్కిప్ లోడర్ల కొనుగోలు.యూనిసెఫ్ సహకారంతో సీఎంసీని బాలల అనుకూల,సురక్షిత మున్సిపల్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు. బాచుపల్లి నుంచి మల్లన్న టెంపుల్, నిజాంపేట్ రోడ్ వరకు ప్రతిపాదిత 30 మీటర్ల వెడల్పు రహదారికి రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్. మహదేవపురం ఎక్స్ రోడ్ నుంచి గాజులరామారం జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ మీడియన్,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు. మహదేవపురంలోని యానిమల్ కేర్ సెంటర్‌లో డాగ్ షెల్టర్ల విస్తరణ. మెడ్చల్ చెక్‌పోస్ట్ సమీపంలో భారతదేశం ఎస్ ఏ ఏ ఆర్ సి దేశాల్లో తొలి యుసిఐ ఒలింపిక్ ప్రమాణాల 5 మీటర్లు ఒ 8 మీటర్ల డ్యూయల్ హిల్ బిఎంఎక్స్ సూపర్‌క్రాస్ ట్రాక్ అభివృద్ధి. సీఎంసీ కార్యాలయాలు, పార్కులు,ఆస్తులు, సైనేజీలపై అధికారిక సీఎంసీ లోగోను అమలు చేయడం.నల్లగండ్ల ఎక్స్ రోడ్ నుంచి తెల్లాపూర్ రోడ్ వరకు సెంట్రల్ గ్రీనరీ అభివృద్ధి,నిర్వహణను సి ఎస్ ఆర్ సహకారంతో చేపట్టడం.చికెన్ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, ప్రతిపాదిత ఆసక్తి వ్యక్తీకరణ ప్రక్రియ ద్వారా గ్రీన్ వేస్ట్-టు-బయో బ్రిక్వెట్ ప్లాంట్ ఏర్పాటు.ఆమోదించిన ప్రతిపాదనలు పట్టణ మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య వ్యవస్థలు, పర్యావరణ సుస్థిరత, బాలల అనుకూల కార్యక్రమాలు,క్రీడా మౌలిక సదుపాయాలు,ప్రజా సేవలను మరింత బలోపేతం




చేసే లక్ష్యంతో ఉన్నాయి.ఈ ప్రతిపాదనల అమలు ద్వారా రహదారి,ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి, శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ,పారిశుద్ధ్య సేవల మెరుగుదల మరియు సుస్థిర పట్టణాభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. ఆమోదించిన ప్రతిపాదనలను నిర్దేశిత విధివిధానాలకు అనుగుణంగా అమలు చేసేందుకు సీఎంసీ తదుపరి చర్యలు చేపట్టనుంది.

# ఎక్సైజ్ శాఖలో 562 మంది ఏఈఎస్ సీఐ ఎస్సైల బదిలీలు

**పదోన్నతులతో పాటు పోస్టింగ్‌లు ఇచ్చిన ఎక్సైజ్ శాఖ కమిషనర్**

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో 562 మంది ఏఈఎస్,సీఐలు, ఎస్సైలకు పదోన్నతులతో పాటు బదిలీ పోస్టింగ్‌లను మరియు బదిలీల ఆదేశాలు ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ జారీ చేశారు. 17 మంది ఎఈఎస్‌లు, 250 మంది సీఐలు, 295 మంది ఎస్సైలను కమిషనర్ బదిలీ చేశారు. 17 ఏఈఎస్‌ల్లో 14 మందికి పదోన్నతులు, ముగ్గురిని బదిలీ చేశారు. 250 మంది సీఐల్లో 57 మందికి పదోన్నతులు, 193 మందిని బదిలీలు చేశారు.295 మంది ఎస్సైల్లో 17 మందికి పదోన్నతులు,278 మందిని బదిలీలు చేశారు.

# విద్యార్థుల మధ్య ఘనంగా 1000 రోజుల ప్రజా పాలన వేడుకలు

**అల్వాల్ సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి** ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల ప్రజా పాలనలో భాగంగా మచ్చబొల్లారం డివిజన్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ జితేందర్ నాథ్ హాజరై విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ గౌడ్, సర్వేశ్ యాదవ్, స్వామి దిడ్ల, సంపత్ యాదవ్, దేవ, కొండలు రెడ్డి, సందీప్, వెంకటేష్, సెల్వరాజ్, రాము, కొండయ్య, దుర్గేష్, నజీర్, దిలీప్, చంద్రశేఖర్ రెడ్డి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

కాంగ్రెస్ పార్టీ మండల కార్యవర్గం ఎన్నిక

తాలుక సమన్వయ కమిటీ అధ్యక్షుడు రఘు ఆధ్వర్యంలో కొనసాగిన ఎంపిక ప్రక్రియ

హాజరైన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ఖాన్, మేకగూడ పిఏసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్, పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి



**కొత్తూరు సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎంపిక చేశారు. పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు రఘు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ నేతృత్వంలో కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షుడిగా ఎల్లారం శేఖర్ రెడ్డి, కార్యవర్గ అధ్యక్షుడిగా సాయిలు, ఉపాధ్యక్షుడిగా మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా బాబు, కార్యదర్శులుగా శంకర్, మామిడి నవీన్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా రమేష్, శ్రీకాంత్, కోశాధికారిగా లింగారం సురేష్ గౌడ్, ప్రచార కార్యదర్శిగా రెడ్యా, కమిటీ సభ్యులుగా కాట్న పాండు, రమేష్, పెంటనోళ్ల బాలరాజును నియమించారు. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ చేతుల మీదుగా నూతన సభ్యులు నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి నేతృత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మేకగూడ చైర్మన్ అంబటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల పాలనలో హామీలకు తిలోదకాలు.. బీఆర్ఎస్ భారీ ధర్నా



**అల్వాల్, సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్ చౌరస్తాలో బుధవారం భారీ ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పిలుపు మేరకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ధర్నాకు మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల హామీలు, గ్యారంటీల పేరుతో ప్రజలకు అందాల్సిన అనేక ప్రయోజనాలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. వద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థినులకుస్కూటీలు, ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌తో పాటు తులం బంగారం, మహిళలు, యువత, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ పథకాలు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా, ఆటో కార్మికుల సంక్షేమం, రైతులకు రైతు భరోసా వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, ఉద్యోగాలు, రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని ఎమ్మెల్యే కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మేకల సునీత, రాము యాదవ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత, అనిల్ కిషోర్ గౌడ్, శిరీష, జితేందర్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, జీకే హనుమంతరావు, అమినుద్దీన్, ప్రభాకర్ గౌడ్, చిన్న యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, చిందం శ్రీనివాస్, దోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, భాస్కర్ రెడ్డి, సురేష్, చంద్ర మౌళి, భాగ్య, నందు రావు, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, ఫరీద్, చందు, హేమంత్ పటేల్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, శివసాయి యాదవ్, మాసెట్టి అనిల్, కిరణ్, అల్లి శ్రీనివాస్, కిట్టు, మల్లేష్ యాదవ్, బిక్షపతి, విజయ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మహేష్, రేవంత్ రెడ్డి, పవన్, ప్రశాంత్ రెడ్డి, శరణ్‌గిరి, సందీప్, అరవింద్, అరుణ్, శోభ, ఉష, శిల్ప, అరుంధతి, జ్యోతి, లావణ్యతో పాటు అధిక సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులపై ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు

టీజీ సేఫ్ - డ్రగ్స్ వింగ్ వ్యసనానికి దారి తీసే మందులు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టీజీ సేఫ్) -- డ్రగ్స్ వింగ్, వ్యసనానికి దారితీసే మందుల అక్రమ అమ్మకాలను అరికట్టే ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, 02 సెప్టెంబర్, 2026న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులపై దాడులు నిర్వహించింది. ట్రామడాల్ టాబ్లెట్లు, ప్రెగాబాలిన్ కలిగిన ఫార్ములేషన్లు, నైట్రాజెపామ్ టాబ్లెట్లు, ఆల్ప్రజోలామ్ టాబ్లెట్లు, టాపెంటడాల్ టాబ్లెట్లు, కోడైన్ కలిగిన దగ్గు సిరప్‌లు, జోల్పిడెమ్ టాబ్లెట్లు మొదలైన వ్యసనానికి దారితీసే మందుల అక్రమ అమ్మకాలను గుర్తించడంపై దృష్టి సారించి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక రిటైల్ మెడికల్ షాపులపై ఈ దాడులు నిర్వహించబడ్డాయి. ఈ దాడుల సమయంలో 158 మెడికల్ షాపులలో అవకతవకలు కనుగొనబడ్డాయి మరియు డ్రగ్ లైసెన్సుల సస్పెన్షన్ / రద్దుతో సహా శాఖాపరమైన చర్యలు ప్రారంభించడానికి షో కాజ్ నోటీసులు జారీ చేయబడ్డాయి.

# సర్ నోటీసులపై ఇదే చివరి ఛాన్స్!

శని, ఆదివారాల్లో మెగా విచారణలు.. ఆధారాలతో హాజరు కావాల్సిందే

రెవెన్యూ డివిజనల్ ఎన్నికల అధికారి పార్థసింహారెడ్డి



**చేవెళ్ల, సెప్టెంబరు 2 (ప్రజా జ్యోతి):** ఓటర్ల సౌలభ్యం కోసం ఈ నెల 5, 6 తేదీల్లో గ్రామాల వారీగా మెగా సర్ విచారణలు నిర్వహించనున్నట్లు రెవెన్యూ డివిజనల్ ఎన్నికల అధికారి పార్థసింహారెడ్డి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం, ఆదివారం ప్రత్యేక విచారణలు చేపట్టనున్నారు. గ్రామస్థాయిలో సర్ విచారణకు సంబంధించి నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా విచారణకు హాజరై, నోటీసులో పేర్కొన్న అంశాలకు సంబంధించిన తగిన ఆధారాలను విచారణ అధికారికి సమర్పించాలని సూచించారు. గతంలో నిర్వహించిన విచారణలకు హాజరు కాలేకపోయిన వారు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఆధారాలను సమర్పించుకోవాలని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా విచారణకు హాజరుకాకపోయినా, సంబంధిత ఆధారాలు సమర్పించకపోయినా ఎన్నికల నిబంధనల ప్రకారం ఓటరు జాబితా నుంచి పేర్ల తొలగింపుతో పాటు తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. దీంతో నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ ఈ రెండు రోజుల ప్రత్యేక విచారణలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెగా సర్ విచారణలను విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు విధిగా హాజరు కావాలని అధికారులు ఆదేశించారు. రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కార్యక్రమానికి సహకరించాలని కోరారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఆధారాలతో విచారణకు హాజరు కావాలని సూచించారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో దగపడిన ప్రజలు

దళితుల భూ సమస్యకు పరిష్కారం చూపితే ఓర్వలేని కాంగ్రెస్ నేతలు స్టే తెచ్చారు

వక్ఫ్ భూమి సమస్య పై నోరు మెదపడం లేదు ఎందుకు

బీఆర్ఎస్ పార్టీ నిరసన ప్రదర్శనలో మాజీ మంత్రి మల్లారెడ్డి



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** గత ఎన్నికలలో అమలుకు సాధ్యం కాని హమీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హమీలను అమలు చేయడంలో పూర్తి స్థాయిలో విఫలం చెందిందని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నార.బుధవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అధ్యక్షతన బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై 420 హమీలతో కూడిన 420 మీటర్ల బ్యానర్ ప్రదర్శించారు. అనంతరం బోడుప్పల్ లో మీడియాతో మల్లారెడ్డి మాట్లాడుతూ నాడు ఎన్నికలలో అమలుకు సాధ్యం కానీ హమీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను నయవంచనకు గురి చేశారని అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలిపితే నేడు అదే తెలంగాణను అధోగతి పాలు చేశారని విమర్శించారు.బోడుప్పల్ లో ఉన్న దళితుల అసైండ్ భూమికి పరిష్కారం చూపి వారిని అర్థికంగా ఎదిగేందుకు తాము ప్రయత్నం చేస్తే దానిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నేతలు స్టే తెచ్చి దళితుల అభివృద్ధిని అడ్డుకున్నారని అన్నారు.నాడు వక్ఫ్ భూమి సమస్యపై దీక్షలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇప్పుడు అ సమస్యకు పరిష్కారం చూపాలనే సోయి ఎందుకు రావాడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఏ ఒక్క సీటు గెలవదని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణా, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి,నాయకులు కొత్త రవి గౌడ్, ఉప్పరి విజయ్,బందారపు శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ మార్కెట్ కోసం మల్లికార్జున్ పోరుబాట



**అల్వాల్ సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి** కౌకూర్ మోడల్ మార్కెట్ భవనాన్ని ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి కేటాయించడాన్ని రద్దు చేసి, ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తూడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో 7వ రోజు ధర్నా నిర్వహించారు. కౌకూర్‌తో పాటు పరిసర కాలనీలకు చెందిన ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ డైనమిక్ లీడర్ మైనంపల్లి హనుమంతరావు ప్రజల ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. మోడల్ మార్కెట్ భవనాన్ని ఎక్సైజ్ శాఖకు కేటాయించిన అంశంపై మల్కాజిగిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్, అలాగే కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌తో మాట్లాడి, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేటాయింపును రద్దు చేసి భవనాన్ని ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరారు. అనంతరం తూడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎక్సైజ్ శాఖకు భవనాన్ని కేటాయించడం వల్ల స్థానిక ప్రజలు, వ్యాపారులు, కాలనీవాసులకు ఎదురయ్యే ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల వినతిపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, మోడల్ మార్కెట్ భవనాన్ని ప్రజా ప్రయోజనాలకు వినియోగించే అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మోడల్ మార్కెట్ భవనంలో ఎంఎంసీ వార్డు కార్యాలయం, పల్లె దవాఖాన, గ్రంథాలయం, వ్యాయామశాల తదితర ప్రజోపయోగ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన భవనాన్ని ఎక్సైజ్ కార్యాలయంగా మార్చడం వల్ల భవిష్యత్తులో సీజ్ చేసిన వాహనాల నిల్వ, పార్కింగ్, ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. “మోడల్ మార్కెట్ ప్రజల కోసం.. ఎక్సైజ్ కార్యాలయం కోసం కాదు. ప్రజా ప్రయోజనాల కోసం మోడల్ మార్కెట్ భవనాన్ని కాపాడే వరకు మా పోరాటం కొనసాగుతుంది” అని తూడిమెళ్ల మల్లికార్జున్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోమారం అంజిరెడ్డి, అల్లి మల్లేష్, వేణుగౌడ్, వెంకటేష్, జనార్ధన్, జలీల్, అహ్మద్, అబ్బా తదితరులతో పాటు వివిధ కాలనీలకు చెందిన ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్




**శామీర్ పేట్, సెప్టెంబర్ 02, (ప్రజాజ్యోతి)** సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ అన్నారు. బుధవారం మజీద్ పూర్ లోని శ్రీచైతన్య స్కూల్ లో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతు న్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని సూచించారు. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, ఆ్యలు, పాస్‌వర్డ్‌లను అపరిచితులతో పంచుకోవద్దని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అంజమ్మ మృతి రంగాపురం పంచాయతీ తీరనిలోటు ఆమె చేసిన సేవలు గ్రామ ప్రజల్లో గుండెల్లో శిరస్థాయిగా నిలిచాయి



**నందిగామ సెప్టెంబర్ 2 (ప్రజాజ్యోతి)** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ సర్పంచిగా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన శ్రీమతి అంజమ్మ ఆగస్టు 29 8 2006 అకాల మరణం చెందారు ఈ వార్త వినగానే రంగాపూర్ గ్రామమే కాదు నందిగామ మండల ప్రజలు మొత్తం శోకసముద్రంలో మునిగిపోయారు అంజమ్మ సర్పంచిగా ఎన్నికైన దగ్గర నుండి గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారు గ్రామంలో మంచినీటి సమస్య తీర్చడం రోడ్లు నిర్మాణం అండర్ డ్రైనేజీ పనులు పేదలకు సంక్షేమ పథకాలు అంది అందించడంలో ఇలా ప్రతి విషయంలో ముందుండి ఏ పేదవాడు వచ్చినా అపాయంగా పలకరించి వారి సమస్యను విని పరీక్షించారు రెండుసార్లు సర్పంచిగా గెలిచి గ్రామానికి ఎన్నో సేవలు చేసి అంజమ్మ మృతి రంగాపూర్ గ్రామానికి తీరనిలోటు ఆమె చేసిన మంచి పనుల వాళ్ళని గ్రామ ప్రజలు రెండోసారి కూడా ఆమెకు పట్టం కట్టారు రంగాపూర్ గ్రామ సర్పంచిగా చరిత్రలో రెండు సార్లు సర్పంచిగా ఆమె సిరస్థాయిగా నిలిచిపోయారు రంగాపూర్ సర్పంచ్ అంజమ్మకు కన్నీటి వీడ్కోలు

# అర్హుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉండాలి



**అల్వాల్, సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి** అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న ఓటర్ల నమోదు ప్రక్రియను మల్కాజిగిరి ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వీనస్ మేరీ పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలతో కలిసి అర్హులైన వారికి ఓటర్లుగా నమోదు చేయించే ప్రక్రియను పర్యవేక్షించారు. ఓటరు నమోదుకు వచ్చిన వారి ధృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం అర్హత ఉన్నవారి పేర్లను మాత్రమే నమోదు చేస్తున్నట్లు వీనస్ మేరీ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పొందేందుకు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు, కొత్తగా అర్హత పొందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వైఎస్సార్ వర్ధంతి వేడుకల్లో కాంగ్రెస్ యువ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల్,సెప్టెంబర్2,ప్రజాజ్యోతి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రామంతాపూర్ బొడ్రాయి వద్ద ఘనంగా నివాళులర్పించడం జరిగింది.వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామ్ రాజి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నిరుపేదల సంక్షేమానికి వారు చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ తోఫిక్ మాజీ రామంతపూర్ అధ్యక్షుడు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ భాషా కార్యదర్శి బాలయ్య అరుణ్ సాయి నరేష్ సతీష్ సతీష్ గౌడ్ మల్లేష్ కృష్ణ గౌడ్ విజయ్ భాను షకీల్ సాయి రాజేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ ముఖ్యాధికారులు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లో భారీ ధర్నా

గాడిద లతో నిరసన
420 ఫీట్ల బ్యానర్ ప్రదర్శన
ప్రజా సమస్యలపై పోరాటం.. ప్రజల పక్షాన బీఆర్ఎస్
ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,సెప్టెంబర్2,ప్రజాజ్యోతి:** ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ రింగ్ రోడ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలు,అమలు కాని హామీలు, ప్రజలను మోసం చేసిన తీరును నిరసిస్తూ బుధవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఎమ్మెల్యే విమర్శించారు.బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలపై నినాదాలు చేస్తూ తమ



నిరసనను వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా కార్యక్రమంలో భాగంగా బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ



నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్ గిరి ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహిళ సోదరీమణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత మేధాశక్తి దేశ భవిష్యత్తుకు అవసరం

ఎస్కీ డైరెక్టర్ కల్నల్ హర్పాల్ సింగ్ గ్రేవల్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** దేశ భవిష్యత్తును తీర్చిదిద్దగల అపారమైన మేధాశక్తి, శారీరక సామర్థ్యం, సృజనాత్మకత యువతలో ఉన్నాయని, వాటిని సోషల్ మీడియా ఒత్తిళ్లు, వ్యసనాలు, ఆకర్షణలకు బలి చేయకుండా మంచి మార్గంలో వినియోగించుకోవాలని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ కల్నల్ హర్పాల్ సింగ్ గ్రేవల్ యువతకు పిలుపునిచ్చారు.గచ్చిబౌలిలోని ఎస్కీ ప్రాంగణంలో స్ఫూర్తి, యు అండ్ మీ సంస్థలు నిర్వహిస్తున్న మూడు రోజుల 'మైండ్ ఎక్స్ పో– 2026 ను ఆయన బుధవారం 2 సెప్టెంబర్, 2026 న సందర్శించి నిర్వాహకులను అభినందించారు. రేపు, ఎల్లుండి కూడా వుండే వుండే ఈ ఎక్స్ పో ను విద్యార్థులు, యువతతో పాటు తల్లిదండ్రులు సందర్శించి, ఇక్కడ అందిస్తున్న అవగాహన, మార్గదర్శకత్వం, కౌన్సిలింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. యువతలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు తమ కళాశాల ప్రాంగణం వేదికగా మారినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని, ఇందుకు నిర్వాహకులైన డాక్టర్ వి. వీరేందర్,వివి రావులకు, అంబాసిడర్లు చంద్రబోస్,డాక్టర్ ప్రీతి




రెడ్డిలకు డైరెక్టర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.యువతకు సమయం, మేధస్సు, శక్తి అనే మూడు అమూల్యమైన సంపదలు ఉన్నాయని, వాటిని వృథా చేసుకుంటే వ్యక్తిగత భవిష్యత్తుతో పాటు దేశ భవిష్యత్తుపై కూడా ప్రభావం పడుతుందని,సోషల్ మీడియా ప్రెషర్‌కు లోనవడం, మద్యం, డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిస కావడం యువత జీవితాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని,క్షణిక ఆనందం కోసం జీవితాన్ని పణంగా పెట్టకూడదు అని అన్నారు.యువత తమలోని ప్రతిభను గుర్తించి, విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, పరిశోధన, సృజనాత్మకత, స్టార్టప్‌లు దేశ నిర్మాణం వంటి అద్భుతమైన




రంగాల వైపు దృష్టి సారించాలని ఆయన సూచించారు. మైండ్ ఎక్స్ పో పాల్గొనే సుమారు వంద మంది మెంటల్ హెల్త్ ప్రొఫెషనల్స్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ తదితర విభాగాల్లో పనిచేసే నిపుణులు యువత తమ మైండ్ సెట్ మార్చుకునే దిశగా కౌన్సిలింగ్ ఇస్తారన్నారు.భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా మైండ్ ఎక్స్ పో 2026 ఒక మహా సంకల్పంగా భావించి మానసిక,శారీరక, భావోద్వేగ,కుటుంబ సంబంధాల పరిష్కార వేదికగా రూపొందించామని కార్యక్రమ నిర్వాహకుల్లో ఒకరైన ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ సి.వీరేందర్ అన్నారు.

# ముందు మీ పాలనపై లెక్క చెప్పండి!

వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ధర్నా హాస్యాస్పదం
కాంగ్రెస్ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్

**చేవెళ్ల, సెప్టెంబరు 02(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ చేపట్టిన ధర్నాలను చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎర్ర గోపాల్ తీవ్రంగా ఖండించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయని నాయకులు.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. ముందుగా తమ పాలనపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎర్ర గోపాల్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, వాటిలో చాలావరకు అమలు కాలేదని ఆరోపించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇస్తామని హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. రైతులను కోటీశ్వరులను చేస్తామని, ఉచిత ఎరువులు ఇస్తామని చెప్పిన హామీల



పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి, భూములు, కాళేశ్వరం ప్రాజెక్టు తదితర అంశాలపై ప్రజల్లో అనేక సందేహాలు, విమర్శలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టారని ఆరోపించారు. పేద రైతుల భూముల సమస్యలపైనా బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలన, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి పాలనను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని ఎర్ర గోపాల్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేసే ముందు బీఆర్ఎస్ నేతలు తమ పదేళ్ల పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి గత ప్రభుత్వ పాలనపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టారాజ్యంగా ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

# మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌కు వీరేష్ జన్మదిన శుభాకాంక్షలు

**అల్వాల్, సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి** 1982 నుంచి ప్రజా జీవితంలో కొనసాగుతూ ప్రజలకు సేవలందిస్తున్న మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌కు వీరేష్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీధర్ ఎంతో తెలివితేటలు, వివేకం, సమయస్ఫూర్తి కలిగిన నాయకుడని, ప్రజా సమస్యల పట్ల ఎల్లప్పుడూ స్పందించే వ్యక్తిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు.పీజేఆర్ ఉన్న సమయంలోనూ, కౌన్సిలర్‌గా ఉన్న సమయంలోనూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని వీరేష్ కొనియాడారు. ముఖ్యంగా రోడ్లు, తాగునీరు తదితర మౌలిక వసతుల సమస్యలపై ప్రజల తరఫున నిరంతరం పోరాడుతూ, అల్వాల్ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా శ్రీధర్ సేవలందించారని పేర్కొన్నారు.నందికంటి శ్రీధర్ మరెన్నో జన్మదిన వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని, భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో కూడిన మంచి జీవితాన్ని ప్రసాదించాలని వీరేష్ ఆకాంక్షించారు. అల్వాల్ ప్రజల తరఫున శ్రీధర్‌కు మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# జోష్ విద్యానికేతన్ లో 70వ ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడా ఎంపికలు



**ఉప్పల్,సెప్టెంబర్2,ప్రజాజ్యోతి:** ఉప్పల్ జోన్ పరిధిలోని జోష్ విద్యానికేతన్ పాఠశాలలో 70వ ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపికలు ఘనంగా నిర్వహించారు. వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎంపికల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా ఎంపికలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల క్రీడా ప్రతిభను పరిశీలించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా పూల్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. చిన్ననాటి నుంచే క్రీడల్లో ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని తదుపరి స్థాయిల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహించడం లో పాఠశాలలు, ఉపాధ్యాయులు తగిన సహకారం అందించాలని సూచించారు.
కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలసిన రవీందర్ యాదవ్

విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా కలిసిన యువనేత

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తెలంగాణ ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.కే టీఆర్‌తో కలసిన సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలను ఆయనకు వివరించినట్లు తెలిపారు.వచ్చే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత దూకుడుగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా పని చేయాలని కేటీఆర్ సూచించినట్లు తెలిపారు



# నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

**కేశంపేట సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి) ప్రతినిధి** సొంతింటి కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదలు సంతృప్తి చెందుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల రమేష్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని పాటిగడ్డ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన పాప కంటి శిరీష శేఖర్ కు ప్రభుత్వం మంజూరు చేసి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని సర్పంచ్ అఖిల్ రెడ్డితో కలిసి రమేష్ ప్రారంభించారు. సొంతింటి కల నెరవేరినందుకు లబ్ధిదారులు షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుమగల్ల రమేష్, గ్రామ సర్పంచ్ అకిల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, నిర్ధవెల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ రావుల పెంటయ్య యారం భాస్కర్ రెడ్డి తుమ్మల గోపాల్ తిరిపిశెట్టి దర్శన్ కోడూరి నర్సింలు కాకునూరు నరసింహులు గౌడ్ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు



# వైద్య రంగంలో మరో ముందడుగు

సైంటిఫిక్ ఆర్తో న్యూరో సెంటర్‌ను ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్

**దూలపల్లి , సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి )** దూలపల్లి డివిజన్ పరిధిలో వైద్య రంగంలో మరో కీలక అడుగు పడింది. ప్రజలకు ఆర్థోపెడిక్, న్యూరో సంబంధిత సమస్యలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన సైంటిఫిక్ ఆర్తో న్యూరో సెంటర్ను మేడ్చల్––మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం డాక్టర్ అశోక్ చంద్రు రాజేష్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. దూలపల్లి, కొంపల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడం హర్షణీయమన్నారు. ఆర్థోపెడిక్, న్యూరో సమస్యలతో బాధపడే ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఆధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం కలిగించాలని సూచించారు. ప్రజలకు చేరువగా వైద్యం.. మెరుగైన సేవలకు కేంద్రంగా దూలపల్లి కొత్తగా ప్రారంభమైన సైంటిఫిక్ ఆర్తో న్యూరో సెంటర్‌తో స్థానిక ప్రజలు వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు కొంతవరకు తగ్గనున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, కొంపల్లి బీజేపీ అధ్యక్షుడు సతీష్ సాగర్, మహేందర్, అశోక్, దుర్గ, నరసింహా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీలపై బీఆర్ఎస్ నాయకులు సమరశంఖం

హామీలు అమలు చేయాలి.. ప్రజలకు న్యాయం చేయాలి

మొయినాబాద్‌లో ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ ఆగ్రహం





**మొయినాబాద్ : సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మొయినాబాద్ మండల కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ఆరు గ్యారెంటీల అమలుపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మొయినాబాద్ మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. మొయినాబాద్ చౌరస్తా సమీపం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నాయకులు, కార్యకర్తలు భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి మొయినాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యం వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఆరు గ్యారెంటీలతో పాటు అనేక హామీలు ఇచ్చిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లు వేశారని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యత అని నాయకులు అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ, హామీల అమలుపై ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున ఉద్యమాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై తమ పార్టీ ఎప్పటికీ రాజీపడదని, ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామని నాయకులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# మూడు ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో నిందితుడి అరెస్ట్

03 బైక్లు స్వాధీనం చేసుకున్న మాదాపూర్ పోలీసులు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 02 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న మేకల మణికంఠ, వయస్సు 21 సంవత్సరాలు, హోటల్ లో ఫ్రంట్ ఆఫీస్ బాయ్ గా పనిచేస్తున్న వ్యక్తిని మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు ఇళ్ల ముందు, హాస్టళ్ల వద్ద మరియు ఇతర పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని, ప్లగ్ తొలగించి వైర్లు కనెక్ట్ చేసి బైక్లను స్టార్ట్ చేసి చోరీలకు పాల్పడేవాడు. పెట్రోలింగ్లో భాగంగా అయ్యప్ప సొసైటీ, మాదాపూర్ వద్ద అనుమానాస్పదంగా వాహనంపై వెళ్తున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను నేరాలను అంగీకరించగా, అతని నివాసం సమీపంలో దాచిన 03 చోరీకి గురైన ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# కాంగ్రెస్ పాలనకు 1000 రోజులు.. ఆరు గ్యారంటీల పేరుతో 60 అబద్ధాలు

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

భాకారం బీఆర్ఎస్ అధ్యక్షుడు కొంతం నాగేశ్వర్ రెడ్డి



**మొయినాబాద్ :సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తి చేసుకున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని భాకారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొంతం నాగేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజలను మభ్యపెట్టేందుకే పరిమితమయ్యాయని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వాటి అమలులో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆశలు నెరవేరలేదని పేర్కొన్నారు.

"ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ప్రజల ఓట్లు పొందారు. కానీ నేడు ఆ హామీల పరిస్థితి ఏమిటో ప్రజలే ప్రశ్నిస్తున్నారు. ఆరు గ్యారంటీలు కాదు.. 60 అబద్ధాలు చెప్పినట్టుగా పరిస్థితి తయారైంది" అని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున మరింత బలమైన ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని కొంతం నాగేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

యెన్కెపల్లి జె బి ఐ ఈ టి చౌరస్తాలో వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకుల పూలమాలలు

పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమమే వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయం: పురాణం వీరభద్రస్వామి



**మొయినాబాద్: సెప్టెంబర్ 02 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి జె బి ఐ ఈ టి, చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. జె బి ఐ ఈ టి ,చౌరస్తాలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చిల్కూర్ మాజీ సర్పంచ్ పురాణం వీరభద్రస్వామి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పురాణం వీరభద్రస్వామి మాట్లాడుతూ.. తాను సర్పంచ్‌గా ఉన్న సమయంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డితో తనకు ఎంతో అనుబంధం ఉండేదని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీతో వైఎస్సార్‌కు ఉన్న అనుబంధంతో పాటు చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. వైఎస్సార్‌పై ఉన్న అభిమానంతో 2010లో జె బి ఐ ఈ టి చౌరస్తాలో తన సొంత నిధులతో వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం వైఎస్సార్ ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో ఆయనకు చెరగని స్థానం కల్పించాయని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండేలా పనిచేయడమే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మినహాజోద్దిన్, శ్రీనివాస్ రజక, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కవితపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు.. తీవ్రంగా ఖండించిన నాయకులు

మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో టీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

సోషల్ మీడియా పోస్టుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి టీఆర్ఎస్ నాయకులు



**మొయినాబాద్, సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ టీఆర్ఎస్ పార్టీ నాయకులు మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం సోషల్ మీడియా వేదికగా కే. అనిల్ అనే వ్యక్తి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు, టీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు కుమ్మరి శివశంకర్ ప్రజాపతి, టీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి బేగరి రాజు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందన్నారు. అయితే వ్యక్తిగతంగా కించపరిచేలా, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతున్న వ్యక్తి సోషల్ మీడియా వేదికగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని వారు ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాయకులు పోలీసులను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎండీ అన్వార్ ఖాన్, మొయినాబాద్ మండల అధ్యక్షులు మేకగూడెం బిక్షపతి, నాయకులు షేక్ మహమ్మద్ నూర్ భాయ్, ఎనుగు సంజీవరెడ్డి, కావలి శ్రీనివాస్ ముదిరాజ్, బొక్క సురేందర్ రెడ్డి, చాకలి విక్రమ్, మాలని రాజు, ఎండీ యూనిస్, సల్ల ఆంజనేయులు ముదిరాజ్, అబిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కిస్మత్ పూర్ సెక్షన్ లో విద్యుత్ సరఫరాల అంతరాయం

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించటం, నిర్వహణ పనుల నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 01:30 వరకు భవానీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన డి.డి కాలనీ, మిడ్‌సిటీ కాలనీ, ఆదర్శ్ నగర్ రోడ్ నెం. 7,8,9,10, అభ్యుదయానగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ 60 చ.అ., మంచన్‌పల్లి ఎన్‌క్లేవ్, వీరబ్రహ్మేంద్ర కాలనీ, సత్య ఎన్‌క్లేవ్, జాన్వి ఎన్‌క్లేవ్ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# కోటబాస్పల్లి గ్రామ ప్రజలకు సీఎం సహాయనిది

చెక్కును అందజేసిన యువ నాయకుడు జిఆర్ రెడ్డి




**తాండూరు సెప్టెంబర్ 2 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామానికి చెందిన రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా విడుదలైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గొటిగా రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మంది పేద కుటుంబాలకు చెందిన ప్రజలకు అనారోగ్యానికి గురై అత్యవసర పరిస్థితులలో చికిత్స కోసం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ 10 లక్షల వరకు ఉన్నప్పటికీ అత్యవసర సమయంలో సొంత ఖర్చులను ఆసుపత్రులకు పెట్టడం మూలంగా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించి ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, లబ్ధిదారులు,తదితరులు ఉన్నారు.

## భారత్‌ను అస్థిర పనిచేందుకు కుట్ర.

**న్యూఢిల్లీ :** మన దేశానికి పొరుగున ఉన్న శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో జెన్‌జీ ఉద్యమాలు రెజీమ్ చేంజ్ తీసుకొచ్చాయి. భారత్‌లో కూడా అలాంటి మార్పులు కావాలనే వాదనలు వినిపిస్తున్నాయి. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లలో ప్రభుత్వ మార్పులు, తిరుగుబాటు ఉద్యమాలతో పాలనా వ్యవస్థలు బలహీనపడ్డాయి. సామాజిక అసమతుల్యత పెరిగింది. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు సహాయక చర్యలు, అంతర్జాతీయ సహకారం సమర్థవంతంగా నిర్వహించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. నేపాల్‌లో ఇటీవలి వరదల సమయంలో సహాయం అందించడంలో విఫలతలు కనిపించాయి. పాలనా అనుభవం, సంస్థాగత సామర్థ్యం లోపం దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ మార్పుతో రాదు.. సుస్థిర వ్యవస్థలు, బాధ్యతాయుత పాలన అవసరం అని ఈ అనుభవాలు చెబుతున్నాయి.భారత్‌లో సాపేక్షంగా స్థిరమైన ప్రభుత్వం, సంస్థాగత నిర్మాణం ఉన్నాయి. అయినప్పటికీ కొన్ని వర్గాలు పాలకుల మార్పును లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. దేశం అస్థిరపడితే ప్రాంతీయ శక్తులు, ముఖ్యంగా చైనా లాంటి దేశాలు లాభపడతాయనే అంచనాలు కొందరిలో ఉన్నట్లు చర్చలు జరుగుతున్నాయి. కొన్ని శక్తులు విదేశీ ప్రభావాలకు లోనై దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, లెబనాన్‌లాంటి అస్థిర దేశాల నమూనాను భారత్‌పై ప్రయోగించాలనే ఆలోచనలు ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు, అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు ఇందులో భాగంగా కనిపిస్తున్నాయిఎన్నికల సమయంలో లేదా అంతర్జాతీయ సదస్సులు జరుగుతున్నప్పుడు రైతు ఉద్యమాలు, సరిహద్దు ఆందోళనలు వంటివి తీవ్రరూపం దాల్చిన ఉదాహరణలు ఉన్నాయి. ఇప్పుడు బ్రిక్స్ వంటి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొత్త ఉద్యమాలు ప్రారంభం కాబోతున్నాయనే చర్చలు ఉన్నాయి.

## తహసీల్దార్ కార్యాలయ , ఫైర్ స్టేషన్ ప్రారంబోత్సవంకు ఏర్పాట్లు చేయండి

**జయశంకర్ భూపాలపల్లి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అగ్నిమాపక కేంద్రం, తహసీల్దార్ కార్యాలయ భవనాల ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం మహదేవపూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫైర్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మౌలిక వసతులు, పార్కింగ్ సౌకర్యం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఫైర్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్, అత్యవసర సమయాల్లో ఫైర్ ఇంజన్లు, విపత్తు నిర్వహణ వాహనాలు సులభంగా రాకపోకలు సాగించేలా పార్కింగ్, ప్రాంగణం అనువుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఈఈ విద్యాసాగర్, ఎంపిడిఓ రవీంద్ర నాథ్, అగ్నిమాపక అధికారి నాగరాజు, డిటి యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ కు డబుల్ బొనంజా

**ఖమ్మం :** ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల పంట పండింది. ఆయిల్ పామ్ గెలల ధరలు మరోసారి రికార్డు స్థాయికి చేరాయి. టన్ను గెలల ధర రూ.24,025కు పెరిగింది. దేశంలో ఆయిల్ పామ్ సాగు చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధర ఇదేనని అధికారులు తెలిపారు. దీంతో ఆయిల్ పామ్ రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జూలై నెలలో టన్ను గెలలకు రూ.23,783 ధర అమలులో ఉండగా.. ఆగస్టు చివరి నాటికి మరో రూ.242 పెరిగి రూ.24,025కు చేరింది.